ఈనాడు
పశ్చిమ గోదావరి

గురువారం 24 ఆగస్టు 2017 | 16 పేజీలు

ప్రభుత్వ సొమ్ము అంటే ప్రజాధనం. ఆ సొమ్ముతో సమాజానికి, ప్రజలకు పూర్తిగా ఉపయోగపడేలా పనులు చేయాలి. కానీ మన అధికార యంత్రాంగం ఆ దిశగా దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదు. భీమవరం రెండో పట్టణంలోని రాయలం క్లోజ్డ్ డ్రెయిన్ ఇందుకు ఓ నిదర్శనం. దీనిని కొంత భాగం మూత వేసేందుకు ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేశారు. అత్యాధునిక పరిజ్ఞానం ఉపయోగించి మరీ నిర్మించారు. అక్కడితో సరి. తర్వాత దాని నిర్వహణను గాలికొదిలేయడంతో రూ. 5 కోట్లు మురుగునీటి పాలు చేసినట్లు అయింది. పైగా ఆ నిర్మాణం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. మరో పక్క ఆక్రమణలకు గురవుతూ తన ఉనికిని కోల్పోతోంది.



రూ.5 కోట్లు ఖర్చు చేసి దుర్గంధపూరితంగా ఇలా తయారు చేశారు

మూత వేశారు... మాట మరిచారు!

రూ. 5 కోట్ల ప్రజాధనం మురుగుపాలు

శిథిలం అవుతున్న రాయలం క్లోజ్డ్ డ్రెయిన్

ఆక్రమణలు... అసాంఘిక కార్యకలాపాల నిలయం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

రాయలం డ్రెయిన్ అంటే చాలు దాని వెంబడి నివసిస్తున్న ప్రజలు హడలి పోవాల్సిందే. నల్లటి రంగు గల నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, తీవ్ర దుర్వాసన. ఇదీ దీని గురించి క్లుప్తంగా చెప్పుకోవాల్సిన విషయాలు. ముఖ్యంగా రెండో పట్టణ పరిధిలో ఈ సమస్య గతంలో ఎంతో తీవ్రంగా ఉండేది. ఇక్కడ ఉన్న కొంత మంది సమీపవాసులు వాసన భరించలేక పోయేవారు. దీంతో డెల్టా ఆధునికీకరణలో భాగంగా 500 మీటర్ల మేర రూ. 5 కోట్లు వెచ్చించి దీన్ని క్లోజ్డ్ డ్రెయిన్‌గా మార్పు చేశారు. అతి కొద్ది మంది కోసం కోట్లలో ఖర్చు చేశారంటూ అప్పట్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. సమీపంలోనే ఉన్న రాయలం పంచాయతీ మంచినీటి చెరువు 10 వేల మందికి పైగా తాగునీటిని అందిస్తోంది. దాని వెంబడే రాయలం డ్రెయిన్ వెళ్తుంది. అలాంటి చోట క్లోజ్డ్ నిర్మాణం చేయాలని రాయలం ప్రజలు అప్పట్లో డిమాండ్ చేసినా ఎవరూ పట్టించుకోలేదు. ప్రజలకు సాగు, తాగు నీరు అందించే పంట కాలువలకు కూడా లేని రక్షణ ఏర్పాట్లు ఒక మురుగు డ్రెయిన్‌కు అది కూడా అతి కొద్ది మంది పెద్దల కోసం చేయడం ఏమిటనే గతంలో ఆందోళనలు కూడా జరిగాయి. క్లోజ్డ్ డ్రెయిన్‌గా **(మిగతా 7లో)**



క్లోజ్డ్ డ్రెయిన్‌గా అభివృద్ధి చేసే సమయంలో ఇలా..

మెట్ట సాగు... మందగమనం

- ఎర్రకాలువ జలాశయం కింద 15 వేల ఎకరాలకు నీరు
- రెండోతడిపై తర్జనభర్జనలు
- కొవ్వాడ, తమ్మిలేరులకు పైనుంచి రాని నీరు

జిల్లాలో వర్షాలు అనుకున్న స్థాయిలో కురవకపోవడం మెట్ట సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా ఎర్రకాలువ, కొవ్వాడ, తమ్మిలేరు జలాశయాలపై సాగునీరు ఇవ్వవచ్చని ఇప్పటివరకూ అంచనాకాగా పైనుంచి ఆశించిన స్థాయిలో జలాలు రాకపోవడంతో పరిస్థితులు తలకిందులవుతున్నాయి. తాజాగా ఎర్రకాలువ జలాశయం కింద ఇప్పటికే సాగుకు నీరు ఇవ్వగా తర్వాత తడులకు నీరు ఏలా? అనే అంశంపై అధికారులు కూడా తర్జనభర్జనలు పడుతున్నారు.

ఈనాడు, ఏలూరు

జిల్లాలో ఎర్రకాలువలతోపాటు, కొవ్వాడ, తమ్మిలేరు జలాశయాలకు నీరు తెలంగాణ ఎగువ నుంచి రావాల్సి ఉంది. అయితే ఆగస్టు మూడోవారానికి కూడా అనుకున్న స్థాయిలో నీరు రాకపోవడంతో రాబోయే రోజుల్లో సాగు ఏవిధంగా ఏలా చేయాలనే దానిపై తర్జనభర్జనలు పడుతున్నారు. ప్రాజెక్టుల వారీగా పరిశీలిస్తే ప్రధానంగా ఎర్రకాలువ జలాశయానికి తొలుత నీరు ఇచ్చారు. ఎర్రకాలువ జలాశయం 4.4 టీఎంసీలు కాగా **(మిగతా 7లో)**



ఎర్రకాలువ జలాశయం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం **2లో**

వ్యవసాయాధికారులపై చర్యలు : కలెక్టర్ **16లో**

అమిత్‌షా పర్యటన విజయవంతానికి కృషి



మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసవర్మ

ఏలూరు అగ్నిమాపక కేంద్ర ప్రాంతం, న్యూస్‌టుడే: దక్షిణాది రాష్ట్రాల్లో భాజపాను మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఈనెల 28, 29, 30 తేదీల్లో రాష్ట్ర పర్యటనకు వస్తున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ చెప్పారు. ఏలూరులో పార్టీ ఐటీ సెల్ విభాగం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 28న గన్నవరం విమానాశ్రయానికి వస్తున్న అమిత్‌షాకు ఘనంగా స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లా నుంచి 500 కార్లతో ర్యాలీ నిర్వహించనున్నామన్నారు. ముమ్మారు తలాక్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును భారతీయ జనతాపార్టీ స్వాగతిస్తుందన్నారు. దేశంలో ఉన్న ప్రతి ముస్లిం మహిళకు భాజపా అండగా ఉంటుందన్నారు. సమావేశంలో ఐసీసెల్ విభాగం జిల్లా కన్వీనర్ గణపతిరాజు, నగర అధ్యక్షుడు నాగం శివ, జిల్లా ఉపాధ్యక్షుడు విక్రమ్‌కిషోర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కురెళ్ల సుదాకరకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలల బంద్

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రైవేటు పాఠశాల బంద్‌ను గురువారం నిర్వహించనున్నారు. కర్నూలు జిల్లాలో ఒక ప్రైవేటు పాఠశాల విద్యార్థిని మృతిచెందగా ఆమె బంధువులను పరామర్శించేందుకు వెళ్లిన పాఠశాలల యాజమాన్యాల సంఘం ప్రతినిధులపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను నిరసిస్తూ ఏపీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (అపుస్మా) నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 24న ప్రైవేటు పాఠశాలల బంద్‌కు పిలుపు ఇచ్చారు. ఈ దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలన్నీ గురువారం మూతపడనున్నాయి. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తేవాలని, దాడులను నివారించాలని, కర్నూలు ఘటనకు సంబంధించిన నిందితులను అరెస్టుచేయాలని తదితర డిమాండ్లతో ఏలూరులో గురువారం ఉదయం భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంబీఎస్ శర్మ తెలిపారు. స్థానిక ఇండోర్ మైదానం ఆవరణ నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనలో పాఠశాలల యాజమానులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొంటారని చెప్పారు. ప్రదర్శన అనంతరం కలెక్టర్‌కు, ఎస్పీకి వినతిపత్రాలను అందజేస్తామని తెలిపారు. జిల్లాలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలన్నీ గురువారం నాటి బంద్‌కు మద్దతు ఇచ్చాయని శర్మ చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం



పెనుగొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు వ్యక్తులు

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ- నరసాపురం మార్గంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... ఉదయం పెనుగొండ రామచంద్రరావుపేటకు చెందిన షేక్ బాబ్జాజాన్(44), చెరుకువాడకు చెందిన బొక్కా దుర్గాప్రసాద్(17) వెల్డింగ్ పనులకు పెనుగొండ లింగాలవీధి నుంచి కెనాల్‌రోడ్డులో వెళ్తుండగా పెరవలి నుంచి మార్టేరుకు వెళ్తున్న ఇటుకల ట్రాక్టర్ అదుపు తప్పి వీరిని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంతో సహా ట్రాక్టర్ చక్రాల కిందకు వెళ్లిపోవటంతో సంఘటన స్థలంలోనే వీరు మృతి చెందారు. షేక్ బాబ్జాజాన్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. బొక్కా దుర్గాప్రసాద్‌కు ఇంకా వివాహం కాలేదు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై బి.వై.కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పేద కుటుంబాలకు చెందిన వీరు రోజువారీ కూలీలు. వీరు మృతి చెందడంతో ఈ కుటుంబాల్లో విషాదం నెలకొంది.

నడిరోడ్డుపైనే ప్రసవం..

ఆదుకున్న మానవత్వం..!



రహదారిపై వైద్య సేవలందిస్తున్న దృశ్యం

సుబ్బారావుపేట (తాడేపల్లి గూడెం నందిబొమ్మకూడలి), న్యూస్‌టుడే:

నడిరోడ్డుపై పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి స్థానికుల సాయంతో సుఖప్రసవమైంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు.. తాడేపల్లిగూడెంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ మతిస్థిమితంలేని మహిళ గర్భం దాల్చింది. బుధవారం సుబ్బారావుపేట వీధిలో ప్రసవ వేదన పడుతున్న ఈమెను అదే మార్గంలో వెళ్తున్న యాడ్ లైఫ్ ఫిట్‌నెస్ వ్యాయామశాల సభ్యులు గమనించారు. వీరిలో రాజు అనే వ్యక్తి వైద్యుడు కావడంతో ఆమెకు చికిత్స చేయగా మగ శిశువుకు జన్మనిచ్చారు. తర్వాత ఆమెను ప్రాంతీయ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం తల్లీ బిడ్డ క్షేమంగానే ఉన్నారని వైద్యులు తెలిపారు.

పుష్ప సుగంధం.. ధరలు ప్రియం..!



కాకరపర్రు హోల్‌సేల్ మార్కెట్‌లో విక్రయాలు



అమ్మకానికి సిద్ధం చేసిన మల్లె



కనకాంబరం



చామంతి పువ్వులు

కాకరపర్రు(పెరవలి),న్యూస్‌టుడే: ఆది దేవుడు వినాయక చవితి నేపథ్యంలో పువ్వులకు గిరాకీ ఏర్పడింది. జిల్లాలోని పలు హోల్‌సేల్ పువ్వుల మార్కెట్‌లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రసిద్ధిచెందిన కాకరపర్రు పువ్వుల మార్కెట్‌లో కనకాంబరాలు కిలో రూ.900, జాజులు, మల్లెలు కిలో రూ.600 చొప్పున విక్రయిస్తున్నారు. లిల్లీ ధర మాత్రం రూ.250 ఉంది. జూలై ప్రారంభం నుంచి నవంబరు నెల వరకు పూల దిగుబడి అంతగా ఉండదు. శ్రావణ మాసంలో ప్రతి శుక్ర..మంగళవారాల్లో పూజల కోసం పువ్వుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. వినాయక చవితి నాడు పల్లెలు..పట్టణాలనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వినాయకుని పూజిస్తారు. దీంతో వీటికి డిమాండ్ ఏర్పడింది. మూర రూ. 10 పలికే కనకాంబరాలు రూ. 100కు ఎగబాకింది. మల్లె..జాజుల మూర రూ.50 దాకా ఉంటోంది.

ఇతర ప్రాంతాలకు ఎగుమతి

కాకరపర్రు హోల్‌సేల్ మార్కెట్ నుంచే జిల్లాలోని వివిధ ప్రాంతాలకు పూలను తరలిస్తుంటారు. తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం, పాలకొల్లు, భీమవరం, ఏలూరు పట్టణాల్లోని పూల మార్కెట్‌లకు ఇక్కడ నుంచే పూలను సరఫరా చేస్తారు. మూర కనకాంబరం. రూ. 40 నుంచి రూ.60ల వరకు విక్రయిస్తున్నారు. చామంతి పూలు ఒక్కటే రూ.2 నుంచి రూ.3 లకు వరకు విక్రయిస్తుండడంతో సామాన్యులపై భారం పడుతోంది. తణుకు.. తాడేపల్లి గూడెం..ఏలూరు..భీమవరం పట్టణాల్లో పత్రీ విక్రయించే ప్రాంతాల్లో పూలకూ గిరాకీ ఉంటోంది.



కాకరపర్రు పూలకొట్టులో పూలు విక్రయిస్తున్న మహిళ

తప్పని భారం



పండగ కావటంతో పువ్వులకు డిమాండ్ పెరిగింది. భారమైనా పూజకు పూవ్వులను వినియోగించాలి. కాకపోతే తక్కువ సంఖ్యలో కొనుగోలు చేసి, భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించాలి.

-బాదంపూడి దక్షణమూర్తి, అర్చకులు, మల్లేశ్వరం.

తగ్గిన దిగుబడి



పువ్వుల ధరలు ఉన్నా.. దిగుబడి లేదు. దీంతో ఏదో విధంగా దిగుబడి పెంచుదామని ప్రయత్నాలు చేస్తున్నాం. అక్కడక్కడ..బంతి దిగుబడి వస్తుంది. దీంతో కొంతమేర బంతి, లిల్లీ గులాబీ సాగు చేస్తున్నాం. **-మడిచర్ల శ్రీనివాసు, కాకరపర్రు, రైతు**

బెంగళూరు నుంచి దిగుమతి చేసుకుంటున్నాం



దిగుబడి లేకపోవడంతో ఈ సమస్య తలెత్తింది. ప్రధానంగా పువ్వుల వ్యాపారంలో ఏరోజుకారోజు ధర మారుతూ ఉంటుంది. పువ్వుల కొరతతో బెంగళూరు వంటి పట్టణాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

-సీతమ్మ, పువ్వుల వ్యాపారి, కాకరపర్రు

ఎన్‌సీఎల్‌పీ కార్యాలయం మార్పులో గందరగోళం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: జిల్లా బాల కార్మిక వికాస సమితి కార్యాలయం దస్త్రాలు, ఫర్నిచరును కార్మికశాఖ కార్యాలయంలోకి తరలించే విషయంలో గందరగోళం తలెత్తింది. కార్మికశాఖ కార్యాలయంలోకి తెచ్చి పెట్టిన దస్త్రాలను, టేబుళ్లను, కుర్చీలను, కంప్యూటర్లకు సంబంధించిన వివరాలతో లేఖను ఇవ్వకుండా సామగ్రిని లోపల ఎందుకు పెట్టారంటూ డీసీఎల్ రామారావు వాటిని సిబ్బందితో బయట పెట్టించారు. దీంతో క్షేత్రస్థాయి సిబ్బంది కలెక్టరుకు ఫొటోలతో సహా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఘటనలతో డీసీఎల్ కార్యాలయం వద్ద గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లా బాలకార్మిక వికాస సమితి(ఎన్‌సీఎల్‌పీ)కి జిల్లా కలెక్టరు ఛైర్మన్‌గా ఉన్నారు. కార్మికశాఖ డీసీఎల్ దీనికి ప్రాజెక్టు డైరెక్టరు. డీసీఎల్ పేర్కొన్న ప్రకారం చూస్తే.. 2012 వరకు జిల్లాలో ఈ ప్రాజెక్టుకు నిధులు బాగానే వచ్చాయి. అప్పట్లో యుటిలైజేషన్ సర్టిఫికెట్లు, వార్షిక రిపోర్టులు సమర్పించకపోవడంతో తర్వాత నుంచి బడ్జెట్ రావడంలేదు. ఎన్‌సీఎల్‌పీ మొదట్లో విద్యాశాఖ పరిధిలో ఉండేది. దీంతో అప్పట్లో కార్యాలయాన్ని ఏలూరు అశోక్‌నగర్‌లో ఉన్న అశోకవర్ధిని పాఠశాల భవనంలో ఒక గదిలో ఏర్పాటు చేశారు. 2012లో ఆ ప్రాజెక్టును కార్మికశాఖకు అప్పగించారు. కలెక్టరు ఛైర్మన్‌గా, డీసీఎల్ పీడీగా వ్యవహరిస్తున్నారు. ఈ విభాగానికి భగేశ్వరరావు, వెంకటేశ్వరరావు అనే ఇద్దరు ఇద్దరు ఫీల్డ్ ఆఫీసర్లు ఉన్నారు. వీరు మొదటి నుంచి పనిచేస్తున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి బాలకార్మికులను గుర్తించి విడుదల కల్పించడం, ఆశ్రయం కల్పించడం వీరి విధి. అయితే 2015 నుంచి వీరిద్దరు ఆ పనులు చేయడంలేదని డీసీఎల్ రామారావు ఆరోపిస్తున్నారు. అప్పటి రిపోర్టులు పంపాలని కూడా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందనేది ఆయన వాదన. ఈ దశలో 2015లోనే అక్కడి కార్యాలయాన్ని మూసివేసి కార్మికశాఖ కార్యాలయానికి వచ్చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు డీసీఎల్ చెబుతున్నారు. ఇప్పుడు అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు కోసం నగరపాలక సంస్థ గదిని ఖాళీ చేయించడంతో సామగ్రి, దస్త్రాలు తీసుకువచ్చి తాను లేని సమయంలో కార్యాలయంలో సర్దేశారని.. అసలు ఏమేమి అప్పగిస్తున్నారో తనకు ఫార్మేట్ రూపంలో ఇవ్వమంటే పట్టించుకోలేదని చెబుతున్నారు.



డీసీఎల్ కార్యాలయం బయట పడేసిన ఎన్‌సీఎల్‌పీ దస్త్రాలు

వేధింపులకు పాల్పడుతున్నారు..

ఈ విషయంలో ఫీల్డ్ ఆఫీసర్ల వాదన మరోలా ఉంది. తాము మొదటి నుంచి ప్రాజెక్టులో పని చేస్తున్నామని, కొత్త డీసీఎల్ వచ్చాక వేధింపులకు దిగుతున్నారని ఆరోపిస్తున్నారు. మంగళవారం సాయంత్రం డీసీఎల్‌ను కలసి అక్కడి గది ఖాళీచేయిస్తున్నారన్న విషయం చెప్పామన్నారు. దీంతో ఆయన రేపు ఉదయం తొమ్మిదిగంటలలోపుగా సామగ్రిని కార్మికశాఖ కార్యాలయానికి తరలించాలని చెప్పారన్నారు. దీంతో ఉదయమే సామగ్రి తెచ్చి లోపల పెట్టేశామని, అయితే 11 గంటల సమయంలో లోపల సర్దిన సామాన్లు, దస్త్రాలు, కంప్యూటర్, బీరువా తదితరాలన్నింటిని బయట పడేశారని తెలిపారు. వర్షం వస్తున్న దశలో దస్త్రాలు తడిసిపోతుండటంతో తామే ఫ్లెక్సీలు కప్పామన్నారు. ఇప్పటికీ వాటినిలోపల పెట్టకపోవడంతో ఫొటోలు తీసి కలెక్టరుకు పంపినట్లు తెలిపారు. దీనిపై డీసీఎల్ రామారావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ప్రాజెక్టులో తొలి నుంచి వారిద్దరే ఉన్నారని తెలిపారు. అక్కడి కార్యాలయంలో ఉన్న దస్త్రాలు ఇక్కడికి తరలిస్తున్నందున ఏమేమి అప్పగిస్తున్నారనేది రాతపూర్వకంగా జాబితా తయారుచేసి తనకు లేఖ రూపంలో ఇస్తే వాటిని తన కార్యాలయంలో పెట్టుకోవడానికి తనకేమీ అభ్యంతరంలేదని చెప్పారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పంగిడిగూడెం(జంగారెడ్డిగూడెంగ్రామీణ), న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం పనికి వెళ్లి ఊహించని ప్రమాదంతో మృత్యుఒడికి చేరాడు. పంగిడిగూడెం గ్రామంలో బుధవారం విద్యుదాఘాతంతో గంటా రామకృష్ణ(35) మృతి చెందాడు. రామకృష్ణ పంచాయతీ కార్యాలయంలో తాత్కాలిక ఉద్యోగిగా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే విద్యుత్తు స్తంభాలకు ఉన్న ట్యూబ్ లైట్ల స్థానంలో ఎల్ఈడీ బల్బులు అమర్చుతున్నాడు. ఇందిరమ్మ కాలనీ సమీపంలో విద్యుత్తు స్తంభం ఎక్కిదానికి ఉన్న ట్యూబ్‌లైటును తీస్తున్న సమయంలో పక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్తు తీగలకు ట్యూబ్ లైట్ తాకడంతో విద్యుదాఘాతంతో స్తంభం నుంచి కింద పడటంతో అతని తలకు తీవ్రగాయమయ్యింది. స్థానికులు జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకురాగ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు భార్య సత్యవతి, కుమారుడు వెస్లిబాబు, కుమార్తె స్వరూప ఉన్నారు. భర్త మరణవార్త విన్న భార్య సత్యవతి కళ్లుతిరిగి పడిపోవటంతో ఆమెకు సపర్యలు చేసి ఇంటికి పంపించివేశారు. విద్యుదాఘాతంతో మృతిచెందిన గంటా రామకృష్ణ జంగారెడ్డిగూడెం మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు గంటా రామారావుకు స్వయాన తమ్ముడు కావడంతో జంగారెడ్డిగూడెం పరిసరప్రాంత ప్రజలు ఆసుపత్రి వద్దకు వచ్చి రామారావును పరామర్శించారు.



గంటా రామకృష్ణ(దాచిన చిత్రం)

పట్టు పట్టి.. ప్రభుత్వ కొలువులు పట్టి



దెందులూరు, న్యూస్‌టుడే

ప్రజలకు సేవ చేయడంతో పాటు ఉద్యోగ భద్రతకు ప్రభుత్వ ఉద్యోగం ఒక వేదిక. దీనిని సాధించాలనేది.. అందరికీ ఒక కల. ఎంతో మంది పోటీ పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఔట్‌సోర్సింగ్ విధానంలో ఖాళీలను భర్తీ చేయడానికి ప్రాధాన్యత ఇస్తుండటంతో ప్రభుత్వ కొలువులు తగ్గిపోతున్నాయి. దీనితో ప్రభుత్వ ఉద్యోగాలకు డిమాండు పెరుగుతోంది. ప్రస్తుతం జరుగుతున్న పోటీ పరీక్షలలో ఒక్కో ఉద్యోగానికి ప్రాధాన్యత, ఉద్యోగార్హతలను బట్టి 50 నుంచి 100 మంది వరకు పోటీ పడుతున్నారు. కానీ ఏటా చదువులు పూర్తి చేసుకుని బయటకు వస్తున్న వారు లక్షల్లో ఉంటున్నారు. ఫలితంగా పోటీ తీవ్రమవుతుంది. పోలీసుశాఖ అంటే ఉద్యోగ భద్రతతో పాటు సమాజంలో గౌరవం ఉంటుంది. ఇటీవల పోలీసు శాఖలో సివిల్, కమ్యూనికేషన్ విభాగాల్లో ఖాళీల భర్తీకి పోటీ పరీక్షలు నిర్వహించారు. కమ్యూనికేషన్ విభాగంలో చేరిన వారిలో ఎక్కువ మంది ఎంటెక్, బీ టెక్‌లు పూర్తి చేసిన వారు ఉన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన 235 మంది పెదవేగిలోని పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్నారు.



శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

బీ టెక్ చదివిన వారు ఎక్కువ : ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 235 మందిలో బీ టెక్ విద్యను పూర్తి చేసిన వారు ఎక్కువగా ఉన్నారు. 27 మంది వివాహాలు అయినవారు ఉన్నారు. ఎం టెక్ చేసినవారు 23 మంది, ఎంఎస్సీ 1, ఎంబీఏ 1, బీఈ, బీ టెక్ 130, డిగ్రీ 14, బి.ఫార్మసీ 1, డీ ఫార్మసీ 1, డిప్లమో 1, ఇంటర్ 35, ఐటీఐ 9 మంది ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం అయితే భద్రత ఉంటుంది



ప్రభుత్వ ఉద్యోగం అయితే సెక్యూరిటీ ఉంటుందని చేరాను. ఎం టెక్ పూర్తి చేసిన అనంతరం కొంత కాలం ప్రైవేటు సెక్టార్‌లో పనిచేశాను. నేను చదివిన అంశానికి సంబంధించినది కావడంతో కష్టపడి ఉద్యోగం సాధించాను. మాది వ్యవసాయ కుటుంబం. మా కుటుంబంలో మొదటి ఉద్యోగిని నేనే. మా కుటుంబ సభ్యులు చాలా సంతోషంగా ఉన్నారు. పోలీసు ఉద్యోగం అయినా రిమోట్ సెన్సింగ్‌కు సంబంధించినది. కార్యాలయంలోనే ఎక్కువగా పని ఉంటుంది.

- వడిస్సా దివాకరరావు, శ్రీకాకుళం

చదివిన అంశానికి సంబంధించిన ఉద్యోగం



బీ టెక్‌లో ఈసీఈ చేశాను. ప్రస్తుత ఉద్యోగం కూడా ఇదే అంశానికి సంబంధించినది. అందులో ప్రభుత్వ ఉద్యోగం కావడంతో ప్రాధాన్యత ఇచ్చాను. మా నాన్న పోస్టుమేన్. ఇదే రాష్ట్రంలో పనిచేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగం రావడం సంతోషంగా ఉంది.

- డోల వెంకట నాగ స్వరూప, శ్రీకాకుళం

పోలీసు ఉద్యోగం రావడం గర్వంగా ఉంది



బీ టెక్‌లో ఈఈఈ పూర్తి చేశాను. చదువుకు తగ్గట్లు సాంకేతిక రంగంలో ఉద్యోగం, అందులో పోలీసు శాఖలో ఉద్యోగం రావడం చాలా గర్వంగా ఉంది. మా నాన్న వ్యాపారం చేస్తారు. మా కుటుంబంలో మొదటి ప్రభుత్వ ఉద్యోగిని నేనే. ఇదే ఉద్యోగంలో ఉన్నత కొలువులు పొందడానికి కృషిచేస్తాను.

- పాండ్రంకి రాంబాబు, విజయనగరం

మొదటి ప్రయత్నంలోనే విజయం



ఎంటెక్‌లో యుఎల్ఐసీ చేశాను. నేను చదివిన చదువుకు సంబంధించిన ఉద్యోగం తొలి ప్రయత్నంలో రావడం చాలా సంతోషంగా ఉంది. మా నాన్న ఉపాధ్యాయుడు. మొదటి ప్రయత్నంలో వచ్చిన ఉద్యోగం కావడంతో దీనిని వీడను. ఇదే శాఖలో కొనసాగుతూ ఉన్నత ఉద్యోగం పొందాలనేది లక్ష్యంగా ముందుకు సాగుతాను. సెక్యూరిటీ ఉన్న ఉద్యోగం కావడంతో పోటీ బాగానే ఉంది. అయినా కష్టపడి సాధించాను.

- దేవరపల్లి సుష్మా, విజయనగరం

ఈసీఈ పూర్తి చేసినా...



ప్రభుత్వ ఉద్యోగం అయితే భద్రత ఉంటుంది. బీ టెక్ ఈసీఈ పూర్తి చేసిన అనంతరం ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో బీఎస్ఎన్ఎల్, ఓఎన్‌జీసీ తదితర సంస్థల్లో ప్రవేశానికి పోటీ పరీక్షలు రాశాను. ఓఎన్‌జీసీలో ముఖాముఖీలో పోయింది. అదే సమయంలో పోలీసుశాఖలో కమ్యునికేషన్ ప్రకటన వచ్చింది. చదివిన చదువుకు సంబంధించినది కావడంతో పాటు ఉద్యోగ భద్రత ఉండటంతో కష్టపడి చదివి సాధించాను. **- గొరిపర్తి బాలరాజు, కృష్ణా జిల్లా**

పోలీసు అంటే ఇష్టం



పోలీసు ఉద్యోగం అంటే చాలా ఇష్టం. బీ టెక్‌లో ఈఈఈ పూర్తి చేసిన అనంతరం ప్రైవేటు సెక్టారులో ఉద్యోగం చేయడానికి చాలా ప్రయత్నాలు చేశాను. ఏడాది పాటు ప్రైవేటులో ఉద్యోగం చేశాను. అన్నయ్య ప్రైవేటుగానే ఉద్యోగం చేస్తున్నారు. ఇందులో ఉన్న ఇబ్బందులు నేనూ చూశాను. అప్పుడే ప్రభుత్వ ఉద్యోగం పొందాలని నిర్ణయించుకున్నాను. అదే సమయంలో పోలీసుశాఖలో ఉద్యోగాల ప్రకటన వచ్చింది. కష్టపడి చదవడం ద్వారా సాధించాను. ప్రభుత్వ ఉద్యోగం, అందులో ఇష్టమైన పోలీసు ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉంది. మా నాన్న వ్యవసాయం చేస్తారు.

-కర్రి శివకుమార్, విశాఖపట్టణం.

చదువుతూ ఉండగానే ఉద్యోగం



బీ టెక్ ఈసీఈ చివరి సంవత్సరం చదువుతూ ఉండగా ప్రకటన వచ్చింది. వెంటనే దరఖాస్తు చేశాను. చివరి సంవత్సరం పరీక్షలు రాశాను. అక్కడ ఉత్తీర్ణత సాధించాను. ఇక్కడ ఉద్యోగానికి ఎంపికయ్యాను. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం చేయాలనుకున్నాను. ప్రభుత్వ ఉద్యోగంతో పాటు గౌరవ ప్రదమైన పోలీసుశాఖలో కార్యాలయంలో పనిచేసే ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. మా కుటుంబంలో మొదటి ప్రభుత్వ ఉద్యోగిని నేనే. పేదలకు సేవ చేయడానికి కృషిచేస్తాను.

- సవదాన శాంతి, విశాఖపట్టణం

మా ఇద్దరికీ పోలీసు శాఖలో ఒకేసారి ఉద్యోగం వచ్చింది



మేమిద్దరం అక్కా చెల్లెళ్లం. నేను బీఎస్సీ కెమిస్ట్రీ చేశాను. నా చెల్లెలు బీ టెక్ ఈసీఈ చేసింది. ఇద్దరికీ ఒకేసారి ఉద్యోగం వచ్చింది. నాకు చిన్నప్పటి నుంచి పోలీసు శాఖలో ఎస్ఐ కావాలనేది లక్ష్యం. ప్రస్తుతం వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత ఉద్యోగం సాధిస్తాను. ప్రజలకు న్యాయం, సేవ చేయడానికి ప్రాధాన్యం ఇస్తాను. మంచిగా ఉంటూ లక్ష్యసాధనకు కృషి చేస్తాను. మాది వ్యవసాయ కుటుంబం. ముగ్గురం అమ్మాయిలం అయినా తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఈ స్థాయికి వచ్చాం. ఇద్దరికీ ఒకేసారి ఉద్యోగం రావడం మా కుటంబంలో అందరికీ చాలా సంతోషంగా ఉంది.

- కర్రి వాసవి, కర్రి తేజస్వి, తూర్పుగోదావరి జిల్లా

కష్టపడి సాధించాను



బీ టెక్ ఈఈఈ పూర్తి చేసిన అనంతరం ఏడాదిన్నర పాటు ప్రైవేటు కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశాను. ఆ సమయంలో ప్రభుత్వ ఉద్యోగం పొందాలని పోటీ పరీక్షలు రాస్తూనే ఉన్నాను. అదే సమయంలో పోలీసు శాఖలో చదువుకు సంబంధించిన ప్రకటన వెలువడింది. కష్టపడి చదివి సాధించాను. మాది వ్యవసాయ కుటుంబం. అన్న, అక్క ఇద్దరూ ఉద్యోగులే. స్టేషన్‌కు వచ్చే పేద ప్రజలకు న్యాయం చేయడానికి కృషిచేస్తాను.

- కుసుమ గుణశేఖర్, తూర్పుగోదావరి జిల్లా

రెండింటిలోనూ అవకాశం



బీటెక్ ఈసీఈ పూర్తి చేసిన అనంతరం రెండేళ్లపాటు అధ్యాపకునిగా పనిచేశాను. ప్రభుత్వ ఉద్యోగం పొందాలనేది లక్ష్యం. ఈ క్రమంలో పోలీసు శాఖలో సివిల్, కమ్యూనికేషన్ విభాగాలకు సంబంధించి ప్రకటన వచ్చింది. రెండింటికీ దరఖాస్తు చేశాను. రెండింటిలోనూ అవకాశం వచ్చింది. నేను చదివిన చదువుకు అనుబంధంగా ఉంటుందని కమ్యూనికేషన్ వైపు మొగ్గు చూపాను.

- మోగంటి బాల నాగేంద్ర, పశ్చిమగోదావరి జిల్లా

సమాజానికి మేలు చేయాలనే లక్ష్యంతో వచ్చాను



ఐటీఐలో ఎలక్ట్రీషియన్, పాలిటెక్నిక్‌లో ఈఈఈ చేశాను. సమాజానికి మేలు చేయాలనే లక్ష్యంతో పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాను. కోరుకున్న ప్రభుత్వ ఉద్యోగం రావడంతో సంతృప్తిగా ఉంది. నేను చదివిన చదువుకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులోనే ఉన్నత ఉద్యోగం సాధించడానికి కృషిచేస్తాను. మా నాన్న రైసుమిల్లులో పనిచేస్తారు. మా కుటుంబంలో తొలిసారిగా ప్రభుత్వ ఉద్యోగం పొందింది నేనే. నాతో చదివిన వారిలో కూడా నేనే మొదట ప్రభుత్వ ఉద్యోగం పొందడం సంతోషంగా ఉంది.

- అరిగెల జోషిబాబు, పశ్చిమగోదావరి జిల్లా

అధ్యాపకునిగా పనిచేస్తూ



ఎంటెక్ పూర్తి చేసిన అనంతరం ప్రైవేటు కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశాను. ఓఎన్‌జీసీ, ఐఓసీ, బీఎస్ఎన్ఎల్ సంస్థలలో ప్రవేశానికి పరీక్షలు రాశాను. పోలీసు శాఖలో అదీ సాంకేతిక విభాగంలో కావడంతో చేరాను. ఓఎన్‌జీసీలో చేరాలనేది కోరిక. భవిష్యత్‌లో అవకాశం వస్తే చేరతాను. మాది వ్యవసాయ కుటుంబం. పెదనాన్న, చిన్నాన్న పిల్లలు అంతా ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుండటంతో ఎలాగైనా ప్రభుత్వ కొలువు పొందాలని లక్ష్యంగా చదివాను. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. పేదలకు సాయం చేయడానికి కృషిచేస్తాను.

- భూక్యా బిక్షాలు, కృష్ణా జిల్లా



నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

26 కాసుల బంగారు ఆభరణాల స్వాధీనం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వారిద్దరూ స్నేహితులే.. చెడు వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలు చేయటం మొదలు పెట్టారు. తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని బంగారు ఆభరణాలను దోచుకున్నారు. చివరికి పోలీసులకు చిక్కారు. ఏలూరు టూటౌన్ పోలీసుస్టేషన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏలూరు డీఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు ఈ వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన ప్రకారం.. కృష్ణాజిల్లా హనుమాన్‌జంక్షన్‌కు సమీపంలో ఉన్న సేరినరసన్నపాలేనికి చెందిన వల్లూరి సతీష్, ఏలూరు పాముల దిబ్బకు చెందిన దాసరి పేతురు ఎప్పటినుంచో స్నేహితులు. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో చోరీలకు పాల్పడ్డారు. టూటౌన్ పరిధిలో తంగెళ్లమూడి, యాదవ్‌నగర్, బాలయోగి వంతెన సమీపంలో ఉన్న ఇళ్లు, ఏలూరు గన్‌బజార్, సెయింట్ థెరిసా పాఠశాల సమీపంలో ఉన్న అపార్టుమెంట్ వద్ద, దెందులూరు మండలం గాలాయగూడెంలో వీరిద్దరూ వరుసగా చోరీలకు పాల్పడి బంగారు నగలను దోచుకున్నారు. ఈ కేసుల్లో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలోనే పాతబస్టాండ్ సెంటర్‌లో ఈనెల 22 సాయంత్రం అనుమానాస్పదంగా తచ్చాడుతున్న సతీష్, పేతురులను అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 4లక్షల విలువైన 26 కాసుల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సస్పెక్ట్ షీట్‌లు తెరుస్తామని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాము సూర్యారావు

8, 9 తేదీల్లో డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా మహాసభలను సెప్టెంబరు 8, 9 తేదీల్లో ఏలూరులో నిర్వహించనున్నారని ఎమ్మెల్సీ రాము సూర్యారావు తెలిపారు. ఏలూరు అన్నే భవనంలో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభల్లో యువత పెద్దసంఖ్యలో పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.శివకుమార్ మాట్లాడుతూ జిల్లా మహాసభలను ఏలూరులో తొలిసారిగా నిర్వహిస్తున్నామని చెప్పారు. రాబోయే కాలంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యాచరణ ప్రణాళికను ఈ మహాసభల్లో రూపొందిస్తామన్నారు. మహాసభల ప్రారంభోత్సవంలో భాగంగా సెప్టెంబరు 8న ఏలూరు సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో '70 ఏళ్ల భారతదేశంలో విద్య-ఉపాధి-యువత' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. డీవైఎఫ్ఐ నాయకులు కె.సుధీర్, సీహెచ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు

నాలుగు గ్రామాల్లో ఎంఆర్ టీకాలు

శ్రీరామవరం, రామారావుగూడెం, మేదినరావుపాలెం, ధర్మారావుపేట(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం శ్రీరామవరం, రామారావుగూడెం, ధర్మారావుపేట, మేదినరావుపాలెం గ్రామాల్లోని పిల్లలకు ఎంఆర్ టీకాలను బుధవారం వేశారు. ఆయా గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు పిల్లలకు వీటిని అందించారు. గోపన్నపాలెం పీహెచ్‌సీ వైద్యులు డాక్టరు కుమార్ పర్యవేక్షించారు.

పేకాట ఆడుతున్న నలుగురి అరెస్టు

దెందులూరు, శ్రీరామవరం (దెందులూరు) న్యూస్‌టుడే: దెందులూరు మండలం శ్రీరామవరంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎన్ఆర్ కిషోర్‌బాబు తెలిపారు. వీరి నుంచి రూ. 1,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

631 మందికి దంత వైద్యపరీక్షలు



విద్యార్థినిలకు దంత వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న సెయింట్ జోసెఫ్ దంత కళాశాల దంత విద్యార్థులు

వట్లూరు (పెదపాడు), న్యూస్‌టుడే: వట్లూరులోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు సెయింట్ జోసెఫ్ దంత కళాశాల వైద్య విద్యార్థులు బుధవారం దంతపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న దంత వైద్యకళాశాల కరస్పాండెంట్ వి.జార్జి మాట్లాడుతూ దంతాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. దంతాల ప్రాధాన్యతను తెలియజేసారు. అనంతరం దంత వైద్య విద్యార్థులు 631 మంది విద్యార్థినులకు దంత వైద్యపరీక్షలు నిర్వహించారు. దంతాల సంరక్షణ తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ కె.అమృతరాజ్, బల్తజిర్, పాఠశాల ప్రిన్సిపల్ టి.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



ముఖాముఖీలు నిర్వహిస్తున్న ఎంపీడీవో వేణుగోపాల్, ప్రజా ప్రతినిధులు

స్వయం ఉపాధి సోపానం ముఖాముఖీలు

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు ఇండియన్ బ్యాంకు పరిధిలోని దెందులూరు, శ్రీరామవరం, రామారావుగూడెం గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు స్వయం ఉపాధి సోపానం ముఖాముఖీలు బుధవారం నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి సుమారు 420 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎంపీడీవో వేణుగోపాల్, ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ సభ్యురాలు ముమ్మడి సక్కుకుమారిలు ముఖాముఖీలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటలు వరకు ముఖాముఖీలు నిర్వహించారు.

ఖాతాదారునికి నగదు చెల్లించలేదని కేసు

అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: ఖాతాదారునికి నగదు చెల్లించని చిట్స్‌ఫండ్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. అప్పనవీడుకు చెందిన నాగవినీల చిట్‌ఫండ్‌లో హనుమాన్‌జంక్షన్‌కు చెందిన కోలా నాగభూషణం చిట్ వేశారు. చిట్ పాడుకున్నా చెల్లించకుండా చిట్‌ఫండ్స్‌ను మూసివేశారు. దీంతో నాగభూషణం పెదపాడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

మెరుగు పెడతానని చెప్పి గొలుసు చోరీ

దెందులూరు, పెరుగ్గూడెం (దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం పెరుగ్గూడెం గ్రామంలో బంగారానికి మెరుగు పెడతానని చెప్పి ఐదు కాసుల బంగారం గొలుసు అపహరించినట్లు ఎస్ఐ ఎన్ఆర్ కిషోర్‌బాబు తెలిపారు. ఆయన కథనం ప్రకారం..గ్రామానికి చెందిన లింబారెడ్డి ఉషారాణి ఇంటికి బంగారానికి మెరుగు పెడతానని చెప్పి గుర్తు తెలియని వ్యక్తి బుధవారం వచ్చాడు. మెరుగు పెట్టినట్లు పెట్టి ఐదు కాసుల బంగారం గొలుసును తీసుకుని పారిపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇటువంటి వారు వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

అమ్మో... అనుసంధాన దారులు!

బెంబేలెత్తుతున్న వాహన చోదకులు

సోమవరప్పాడు (దెందులూరు) న్యూస్‌టుడే: అక్కడ జాతీయ రహదారిపై నుంచి కిందకు దిగాలన్నా, పైకి ఎక్కాలన్నా వాహన చోదకులు బెంబేలెత్తుతున్నారు. సాహసం చేసి దిగినా, ఎక్కినా ఖర్చు తప్పడం లేదు. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరిగే రహదారిలో ఇటువంటి పరిస్థితి నెలకొనడంతో అంతా ఆందోళన చెందుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణ సమయంలో పలు చోట్ల జాతీయ రహదారి నుంచి ఇతర గ్రామాలకు వెళ్లడానికి అప్రోచ్ రహదారులను పోశారు. ఏలూరు-జంగారెడ్డిగూడెం రహదారిలో దెందులూరు మండలం సోమవరప్పాడు వంతెన వద్ద నాలుగు వైపుల అప్రోచ్ రహదారులను పోశారు. సోమవరప్పాడు నుంచి ఆశ్రం ఆసుపత్రి వైపు, ఆశ్రం ఆసుపత్రి నుంచి ఏలూరు, జంగారెడ్డిగూడెం మార్గం వైపు రెండోది పోశారు. అదే విధంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం రహదారి నుంచి విజయవాడ వైపు, విజయవాడ నుంచి ఏలూరు, జంగారెడ్డిగూడెం రహదారి వైపు అప్రోచ్ రహదారులు పోశారు. ఆశ్రం వైపు ఉన్న రహదారులు రెండూ ధ్వంసమయ్యాయి. ఈ మార్గాల్లో పయనించడానికి వాహన చోదకులు భయపడుతున్నారు. ఆశ్రం నుంచి ఏలూరు, జంగారెడ్డిగూడెం రహదారికి దిగే క్రమంలో ఇటీవల లారీ ఒకటి దిగబడిపోయింది. ట్రాక్టరు సాయంతో దీనిని బయటకు తీశారు. అనంతరం టాటా సుమో తదితర వాహనాలు దిగబడిపోగా వేరే వాహనాలతో వీటిని బయటకు తీశారు. అదే విధంగా సోమవరప్పాడు నుంచి ఆశ్రం వైపు వెళ్లే రహదారిపై నీరు నిలిచిపోతుంది. దీనికి తోడు ఇక్కడ గోతులున్నాయి. చిన్న, పెద్ద వాహనాలు ఇందులో దిగబడిపోతున్నాయి. దీనితో వాహన చోదకులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళుతున్నారు. దీనిపై జాతీయ రహదారుల పీడీ సురేష్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై బీటీ వేయడానికి బిడ్‌లు పిలిచామన్నారు. సెప్టెంబరులో పనులు చేపడతారని అదే సమయంలో అప్రోచ్ రహదారులు పోయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.



గోతిలో దిగబడిన లారీని బయటకు లాగుతున్న ట్రాక్టరు



గోతిలో దిగబడిన టాటా సుమో వాహనం



ఆశ్రం వైపు మార్గంలో దిగబడిన ఆటో



అనుసంధాన దారిలో నిలిచిన నీరు



వినాయకుని విగ్రహాల తయారీలో నిమగ్నమైన విద్యార్థులు



ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



తయారు చేసిన మట్టి విగ్రహాలతో విద్యార్థులు

మట్టి విగ్రహాలనే వాడాలి

దెందులూరు, న్యూస్‌టుడే: వినాయక చవితినాడు అంతా మట్టి విగ్రహాలను వాడి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విజయ నగేష్ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. మట్టి వినాయకుని విగ్రహాలనే పూజలకు వాడాలని తెలుపుతూ గ్రామంలో ప్రదర్శన, మానవహారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగుల విగ్రహాల వల్ల నీరు, గాలి కాలుష్యం అవుతాయన్నారు. ఫలితంగా చాలా ప్రాణులకు నష్టం కలుగుతుందన్నారు. భగవంతుడిని ఆరాధించడానికి మనసు ముఖ్యం కాని విగ్రహాల సైజులు కాదన్నారు. కళాశాల నుంచి ఎన్టీఆర్ కూడలి, మీ సేవా కేంద్రం, సంతపేట, మీదుగా ప్రదర్శన చేశారు. మీసేవా కేంద్రం కూడలిలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కాలి అనిల్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

భోగాపురం(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం భోగాపురంలోని విజ్ఞాన్ పాఠశాలలో విద్యార్థులకు వినాయకుని విగ్రహాలు తయారు చేయడంలో పోటీలు బుధవారం నిర్వహించారు. మట్టి, పిండి, కూరగాయలతో తయారు చేయడంపై పోటీలు జరిగాయి. ప్రిన్సిపాల్ బీఎస్ఎస్ మణి, మేనేజరు అప్పారావుల పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను గ్రామాల్లో పంపిణీ చేయడానికి చర్యలు చేపడతామని తెలిపారు.

గంగన్నగూడెం (దెందులూరు) న్యూస్‌టుడే: దెందులూరు మండలం గంగన్నగూడెంలోని శ్రీసాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టితో వినాయకుని విగ్రహాలను తయారు చేశారు. వినాయక చవితికి విద్యార్థులకు అవసరమైన విగ్రహాలను తయారు చేశారు. కరస్పాండెంట్ బోయపాటి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో వీటిని తయారు చేశారు.

భారీ ఏర్పాట్లు

చాటపర్రు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాలకు వాడవాడలా అంగరంగ వైభవంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో చలువ పందిళ్లు వేసి అలంకరణలు చేస్తున్నారు. విద్యుద్దీపాలంకరణలు చేశారు. మట్టి విగ్రహాల పట్ల విస్తృత ప్రచారం నేపథ్యంలో పలు ఉత్సవ కమిటీలు మట్టి విగ్రహాలనే కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఈ నెల 25 నుంచి చవితి ఉత్సవాలు ప్రారంభించనున్నారు. నిత్యం గణపతికి విశేష పూజలు, ఏకవింశతి పత్ర పూజలు, పంచహారతులు, పంచాన్నాల నివేదనలు నిర్వహిస్తారు. సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం, మహాన్నప్రసాద వితరణలు చేసేందుకు ఉత్సవ కమిటీలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నాయి. పలు ఉత్సవ కమిటీలు పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాల ప్రాముఖ్యత పట్ల కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. చాటపర్రులోని పంచాయతీ కార్యాలయం కూడలి, కాపులపేట, శెట్టిబలిజపేట, కొమడవోలు అడ్డరోడ్డు తదితర ప్రాంతాల్లో వినాయక చవితి ఉత్సవాలకు సిద్ధం చేశారు. జాలిపూడిలోని విఘ్నేశ్వరస్వామి ఆలయంలో, బాబుఖాన్‌గూడెం వినాయకస్వామి ఆలయంలో, మాదేపల్లి కాపులపేట, యాదవులపేట, శెట్టిబలిజపేట, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో, శ్రీపర్రులో రామాలయం సెంటరులో, బీసీకాలనీ, కలకుర్రు కూడలిలో, ప్రత్తికోళ్లలంక, గుడివాకలంక కూడళ్లలో, పైడిచింతపాడు విఘ్నేశ్వరస్వామి ఆలయంలో, మొండికోడులోని సగర్లపేట, కోటేశ్వరదుర్గాపురంలోని గణపతి ఆలయంలో, మల్కాపురంలోని కూడలిలో చవితి ఉత్సవాలు భారీగా నిర్వహించనున్నారు. పలు చోట్లకు విగ్రహాలను తరలించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. మరికొన్ని చోట్లకు గురువారం తరలించనున్నారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి విమ్యాక్స్2	వివేకం
అంబిక లిటిల్	లై
అంబిక డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అంబికామినీ	వివేకం
సత్యనారాయణ మినీ	గౌతమ్‌నంద
సత్యనారాయణ	ఆనందో బ్రహ్మ
సాయిబాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	వివేకం
క్రాంతి	నక్షత్రం

దెందులూరు

స్వయం ఉపాధి ముఖాముఖీలు

పెదవేగి, న్యూస్‌టుడే: పెదవేగి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వయం ఉపాధి సోపానం పథకంలో అభ్యర్థులకు ముఖాముఖీలు బుధవారం నిర్వహించారు. ముండూరు యూనియన్ బ్యాంకు పరిధిలోని ముండూరు, చక్రాయగూడెం, కె.కన్నాపురం గ్రామాలకు చెందిన వారికి ముఖాముఖీలు నిర్వహించారు. ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటారు... సంరక్షణ మరిచారు

పెదపాడు, న్యూస్‌టుడే: వనం-మనం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు సంరక్షణ కరువైంది. ప్రభుత్వం నర్సరీల ద్వారా పండ్ల మొక్కలను సరఫరా చేసి రహదారుల వెంట నాటిస్తోంది. వాటికి రక్షణగా గార్డులు లేకపోవడంతో పశువులు తినేసే అవకాశం ఉంది. వీటికి నీరుపోసే బాధ్యతను డ్వాక్రా మహిళలకు అప్పగించారు. ప్రస్తుతం వర్షాల సీజన్‌లో మొక్కలు బతకడానికి అవకాశం ఉంది. మొక్కలకు కంపతో గార్డులు ఏర్పాటు చేయిస్తే ప్రయోజనం ఉంటుంది. మొక్కలను కాపాడుకోపోతే వీటి కోసం వెచ్చిస్తున్న నగదు వృథా అవుతుంది.

కిలో మీటరుకు 400 మొక్కలు

ప్రస్తుత సీజన్‌లో 23 పంచాయతీల్లో 22.5 కిలోమీటర్ల దూరం మొక్కలు నాటించాలి. ఇటీవల కలపర్రు, పెదపాడు, వట్లూరు, కొక్కిరపాడు తదితర గ్రామాల్లో దాదాపు 2 వేల మొక్కలు నాటించారు. వీటిలో మామిడి, కొబ్బరి, సీతాఫలం, నీడనిచ్చే గానుగ, తురాయి మొక్కలు నాటించారు. 80 శాతం పండ్లు, 20 శాతం నీడనిచ్చే మొక్కలను రహదారుల వెంట నాటించారు. ప్రతీ కిలోమీటరుకు 400 మొక్కలు నాటించారు. కొన్ని గ్రామాల్లో ఇంకా నాటాల్సి ఉంది.

మూడేళ్ల పాటు సంరక్షణ

రహదారుల వెంట మొక్కలు నాటించడానికి ఉపాధి హామీ కూలీలతో గుంతలు తవ్వించారు. ఒక్కో గుంత తవ్వినందుకు కూలీకి రూ.30 మంజూరు చేస్తారు. ప్రతీ 200 మొక్కలకు నీరు పోసే బాధ్యతను డ్వాక్రా మహిళకు అప్పగించారు. నీరు పోసి నందుకు నెలకు రూ. 1600లు కూలీగా ఇస్తారు. మొక్కలను మూడు సంవత్సరాల పాటు నీరు పోసి సంరక్షించాల్సి ఉంది. ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతగా మొక్కలు నాటిస్తున్నారు. కానీ సంరక్షణకు చర్యలు తీసుకోవడం లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. వీటిని కూలీ ఇంటి ఆవరణలో నాటించారు. గతంలో నాటించిన మొక్కలకు రక్షణ చర్యలు చేపట్టలేదు. దీంతో 70 శాతం ఎండి పోయాయి. దీనిపై వెలుగు ఏపీఎం వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లగా ఒక్కో మొక్కకు కంపతో రక్షణ ఏర్పాటుకు రూ. 70 మంజూరు చేస్తున్నారని తెలిపారు. మార్కెట్లో రూ.125కే గార్డులు లభిస్తుండటంతో వీటిని ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.


మొక్కలు పెంచాలంటూ ప్లకార్డు ప్రదర్శిస్తున్న దృశ్యం (దాచిన చిత్రం)


ముళ్లకంపలు కట్టి వదిలేసిన దృశ్యం


ఇటీవల మొక్కలు నాటుతున్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు (దాచిన చిత్రం)

చంద్రన్న బీమాతో పేదలకు ధీమా

దుగ్గిరాల (పెదవేగి) న్యూస్‌టుడే: చంద్రన్న బీమా పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుందని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలో నియోజకవర్గంలోని 73 మందికి రూ. 48 లక్షల బీమా చెక్కులను బుధవారం ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ సిద్ధంగా, ప్రమాదాల్లో మరణించిన వారికి సంబంధించి సకాలంలో నగదు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరికీ ఈ బీమా చేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే చాలా మందికి ఈ పథకంలో బీమాను అందించామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, ఎంపీపీలు పప్పుల సుశీల, దేవరపల్లి బక్కయ్య, జడ్పీటీసీ సభ్యులు ముమ్మడి సక్కుకుమారి, కూరపాటి మార్తమ్మ, ఏపీఎం సుమలత పాల్గొన్నారు.


చంద్రన్న బీమా చెక్కులను అందిస్తున్న చింతమనేని

రైతుల లబ్ధికే 'రైతు రథం'

వట్లూరు (పెదపాడు), న్యూస్‌టుడే: చిన్న, సన్నకారు రైతుల లబ్ధికే రైతు రథం పథకం ప్రవేశపెట్టి ప్రభుత్వం అమలు చేస్తుందని వట్లూరు పెద్దచెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు కొమ్మన లక్ష్మణమోహన్(బుడ్డి) అన్నారు. వట్లూరు సొసైటీ కార్యాలయ ఆవరణలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు రైతు రథం పథకం గురించి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. రాయితీపై ట్రాక్టరును అందించేందుకు కనీసం 2 ఎకరాల పంట భూమి ఉన్న రైతు ఈ పథకానికి అర్హులని మండల వ్యవసాయాధికారి జి.రమేష్ తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు గంచీరి వడ్డీకాసులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



వట్లూరు: రైతు రథం పథకం గురించి వివరిస్తున్న మండల వ్యవసాయాధికారి రమేష్

సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలి

పోతునూరు(దెందులూరు)న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించడానికి సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలని ఏలూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నరేంద్ర అన్నారు. దెందులూరు మండలం పోతునూరులో చంద్రన్న రైతు క్షేత్రం పరిధిలోని రైతులకు శిక్షణ కార్యక్రమం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న రైతు క్షేత్రాల్లోని పొలాల్లో సూక్ష్మధాతు లోపాన్ని నివారించడానికి ఉచితంగా, రాయితీపై అందిస్తున్న జింకు తదితరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏజీ కాళీమాత, ఏఈవోలు నాయుడు, షాబజ్, ఎంపీఈవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసం పథకాలు

చాటపర్రు (ఏలూరు (గ్రామీణ) న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఏలూరు మండల వ్యవసాయ అధికారిణి కె. కుసుమ కోరారు. చాటపర్రులో చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవన ఎరువులు వినియోగించి సేంద్రియ సేద్యం చేపట్టి తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగించటం వల్ల పంటలకు చీడపీడలు ఆశించవన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది సూచించిన సలహాలు పాటించి సాగు చేపట్టాలన్నారు. రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు, జీవన ఎరువులు అందచేస్తున్నట్లు చెప్పారు. రైతులకు జీవన ఎరువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే

మాదేపల్లి: జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో ప్రధాన రహదారి పక్కన చెత్త, వ్యర్థాలు పడేస్తుండటంతో వర్షాలకు కుళ్లి దుర్వాసన వస్తున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను ఇక్కడి నుంచి తొలగించి దూరంగా తరలించాలని, చెత్తా చెదారం వేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మల్కాపురం: మల్కాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపం నుంచి గ్రామంలోకి వెళ్లే మురుగుకాలువలో పేరుకుపోయిన పూడికతో ఇబ్బందులకు గురవుతున్నామని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూడిక తొలగించాలని కోరుతున్నారు.

మొండి కోడు: గ్రామంలోని సీపీ డబ్ల్యుస్కీంకు వెళ్లే రహదారి అధ్వానంగా మారటంతో ఇబ్బందులు పడుతున్నామని, రహదారి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

పెదపాడు, న్యూస్‌టుడే:

వెంకటాపురం, వీరమ్మకుంట (పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామంలో వీధి సింహాల బెడద అధికంగా ఉందని గ్రామస్థులు తెలిపారు. వీధి సింహాల బెడదను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు తెలిపారు.

కొత్తూరు (పెదపాడు): పలు అంతర్గత రహదారుల్లో మురుగునీరు ప్రవహిస్తోందని గ్రామస్థులు తెలిపారు. మురుగునీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు. సమస్యకు స్పందించిన సర్పంచి ముదుగురు సూర్యనారాయణ మాట్లాడుతూ కచ్చా డ్రెయిన్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రాంతీయ పోటీలకు 12 ప్రదర్శనలు ఎంపిక

పెదవేగి, న్యూస్‌టుడే: పెదవేగిలోని జవహర్ నవోదయ పాఠశాలలో జరిగిన కోస్తా జిల్లాల అథ్లెటిక్స్, ప్రదర్శన పోటీలు ముగిశాయి. ప్రదర్శనలకు సంబంధించి 12 ప్రదర్శనలు హైదరాబాదు రీజియన్ పోటీలకు ఎంపికయ్యాయి. ఇందులో కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులకు చెందిన విద్యార్థులు పాల్గొంటారు. గుంటూరులో ఈ నెల 26 నుంచి 28 వరకు ఈ పోటీలు జరుగుతాయి. పోటీలకు ఎంపికైన ప్రదర్శనల వివరాలు ఇలా ఉన్నాయి.

సైన్సులో గుంటూరుకు చెందిన కె. మల్చిషిప్రా(ప్రథమ), విజయనగరానికి చెందిన కె.రేణుక(ద్వితీయ), శ్రీకాకుళానికి చెందిన కె.సుధీర్(తృతీయ) ప్రదర్శనలు ఎంపికయ్యాయి. వీరు ఇక్కడ జరిగిన ప్రదర్శనలో వరుస స్థానాలు సాధించారు.

సోషల్‌లో గుంటూరుకు చెందిన కెఎన్ వెంకట గోపాల్(ప్రథమ), పశ్చిమగోదావరికి చెందిన బి.భార్గవి(ద్వితీయ), శ్రీకాకుళానికి చెందిన ఎం.వెంకట రమణ(తృతీయ)లు ఎంపికయ్యాయి. పెదవేగిలో జరిగిన పోటీల్లో వీరు వరుస స్థానాలు పొందారు.

గణితంలో గుంటూరుకు చెందిన వై. బాల వెంకట గణేష్(ప్రథమ), పశ్చిమగోదావరికి చెందిన పి.లయ(ద్వితీయ)లు ఎంపికయ్యాయి. ఇక్కడ జరిగిన పోటీల్లో కూడా వారు వరుస స్థానాలు పొందారు.

ఐసీటీలో విజయనగరానికి చెందిన ఎస్‌పీ లోకేష్‌నాయుడు(ప్రథమ), కృష్ణాకు చెందిన ఎన్ విశ్వాక్(ద్వితీయ)లు ఎంపికయ్యారు. ఇక్కడ పోటీల్లో కూడా వీరు వరుస స్థానాలు పొందారు.

ఎస్‌యూపీడబ్ల్యులో తూర్పుగోదావరికి చెందిన సీహెచ్‌ఆర్‌ఎస్‌ఎస్ నాగావళి(ప్రథమ), పశ్చిమగోదావరికి చెందిన డి.ధనలక్ష్మి(ద్వితీయ)లు ఎంపికయ్యారు. ఇక్కడ జరిగిన పోటీల్లో వీరు వరుస స్థానాలు పొందారు


సాంఘిక శాస్త్ర ప్రదర్శన


సైన్సు ప్రదర్శన


గణితం ప్రదర్శన


ఎస్‌యూపీడబ్ల్యు ప్రదర్శన



ఐసీటీ ప్రదర్శన

రాష్ట్రాభివృద్ధికి టంగుటూరి కృషి

దెందులూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఎంఈవో ఎస్.సత్యనారాయణ అన్నారు. దెందులూరులోని మండల వనరుల కేంద్రంలో టంగుటూరి ప్రకాశం జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


టంగుటూరి ప్రకాశం చిత్రపటానికి పూలమాల వేస్తున్న సత్యనారాయణ

CLASSIFIEDS

AGRIBUSINESS

NURSERY

పువ్వులు, పండ్లు, ఇండోర్ & అవుట్‌డోర్ రావి మొక్కలు హోల్‌సేల్ & రిటైల్‌గా అమ్మబడును. వెంకటేశ్వర నర్సరీ, కొయ్యలగూడెం రోడ్, గోపాలపురం. Cell: 83677 87799/ 83677 87798/ 97.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

పార్టనర్స్ కావలెను. Rjy, Kkdలో మార్బుల్స్, గ్రానైట్స్, శానిటరీ మరియు మాడ్యులర్ కిచెన్స్ వ్యాపారం నందు 10 లక్షలు ఆపైన పెట్టుబడి పెట్టగల వ్యాపార భాగస్వాములు కావలెను. ✆ 93932 99666, రాజమండ్రి.

సువర్ణావకాశం!! మీకు నచ్చిన పెట్టుబడితో డైలీ ప్రోఫిట్స్ పొందండి. Visit: www.dellighttradings.net ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే. సం౹౹ రాజమండ్రి, ✆ 87907 52331.

EDUCATION

COACHING CENTRES

A.U. ద్వారా B.A/ B.Com/ B.Sc (All) వన్ సిట్టింగ్ (Disc). ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com/ B.Sc ఎంట్రన్స్. 100% కోచింగ్ & గైడెన్స్. M.A/ M.Com/ M.Sc (All) & MBA. డైరెక్ట్ 10th & ఇంటర్ వన్ సిట్టింగ్. గత 27 సం౹౹లుగా అత్యధిక ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లిగూడెం. 98482 28758, 83097 36046.

DISTANCE EDUCATION

ఆంధ్రాయూనివర్సిటీ (స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్) BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA. రెగ్యులర్‌లో డిస్‌కంటిన్యూ చేసిన వారికి డైరెక్ట్ 3rd Year అడ్మిషన్, ఎగ్జామ్ సెంటర్: శ్రీ సుగుణ డిగ్రీ కాలేజ్, కలిదిండి, కృష్ణా. ✆ (08677) 23036, 92464 73036.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సం౹౹ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

MARRIAGE SERVICES

శుభం మేట్రిమోని: అన్ని కులాల వారికి, వయస్సుల వారికి తమ స్థాయికి తగ్గట్లుగా వివాహ సంబంధములు కుదుర్చబడును. భీమవరం. రి౹౹కొ౹౹సం౹౹ 79812 38538.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం౹౹ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ౹౹ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

1 లక్షకే తూ౹౹ఫే 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఎవరికైనా!!! ✆ 93937 22222, 93942 36699.

ఏలూరు– శాంతినగర్ 7వ రోడ్డు శ్రీసాయిదుర్గా అపార్టుమెంటు 1st ఫ్లోర్ 1B 1750 చ౹౹అ౹౹ వెస్ట్ ఫేసింగ్ 3 బెడ్‌రూం ఫ్లాట్లు అమ్మబడును. నో బ్రోకర్స్. సెల్: 95428 72925.

HOUSE FOR SALE

ఏలూరు –1 దక్షణపు వీధిలో పాల తూము సెంటర్ - పెద్ద మసీదు దగ్గర 220 SQY 2 స్టేర్ బిల్డింగ్ అన్ని వసతులు గలది అమ్మకము. ✆ 94902 93292.

PLOT FOR SALE

రాజమండ్రి అతిదగ్గరలో నామవరం ఊరిని ఆనుకుని DTCP అప్రూవ్డ్ అన్ని ఫేసింగ్‌ల ప్లాట్స్ అమ్మకం. పొలంపై ఫైనాన్స్ సౌకర్యం కలదు. ✆ 76600 54949, 83414 22111.

తాడేపల్లిగూడెం కడకట్ల ఇండేన్ గ్యాస్ కంపెనీ వద్ద 237 చ౹౹గ౹౹ సౌత్ ఫేసింగ్ స్థలం అమ్మబడును. సం౹౹: 90301 56164.

ఫ్లాష్... ఫ్లాష్... వినాయకచవితి సందర్భంగా మా దగ్గర ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 81436 33335, Rjy.

REPAIRS

LED, LCD లు, A/C లు, ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్లు అన్ని కంపెనీలు సీ౹౹ టెక్నీషియన్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD". శ్రీ బాలాజీ ఎలక్ట్రానిక్స్: 74163 46036.

JOBS

Wanted UKG Teachers to Teach Hindi, Maths for 3rd to 7th Classes. Eluru. Contact Cell: 95151 94048.

Wanted Sales Executives to work in Spectra pipes & Fittings. Experienced candidates call : 7032977887. mail : ap@msgroup.in

WANTED A.C, LED, Washing Machine Technician for East & West Dist. Qul: I.T.I, Diploma Electronics & Related Subjects. ✆ 79899 97441.

ఏలూరులో ఎక్కౌంట్స్ ఆఫీసు నందు పనిచేయుటకు టెలీకాలర్స్, తెలుగు/ఇంగ్లీషు డి.టి.పి.ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (బి.కాం, MBA చదివిన వారు) MS Excel నందు అనుభవం కల్గిన వారు కావలెను. ✆ 85001 32868.

ఏలూరులో ఎక్కౌంట్స్ ఆఫీసు నందు పనిచేయుటకు Tally, (ERP 9) MS-Office వచ్చిన వారు స్త్రీ/పురుషులు కావలెను. Q: B.Com చదివిన వారు. వ: 27 సం౹౹ ✆ 94938 34444.

ప్రముఖ MNC నూతన ఆఫీసులో పర్మినెంట్ జాబ్స్ (M) Qly: 10th టూ డిగ్రీ, Age: 18-27 నెలకు 8-16 వేలు సంపాదన రూం + ఫుడ్ ఫ్రీ. ✆ 90528 88847.

సెక్యూరిటీ గార్డులు చెన్నైకి ఆడ వంట మనిషి 40 సం౹౹లలోపు వర్కర్లు & ITI Fitter అప్రంటీసెస్ కావలెను. శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లి. తణుకు

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలో పని చేయుటకు హెల్పర్స్, టీమ్ లీడర్స్, సూపర్‌వైజర్స్, ఆపరేటర్స్ కావలెను. జీతం:16,000, OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

ఏలూరులో ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానము కలిగిన అభ్యర్థులు కావలెను. సం౹౹ 90005 53443.

ఏలూరు ప్రముఖ FMCG కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, డెలివరీ బాయ్స్ కావలెను. ఏలూరు లోకల్ వారు మాత్రమే. సం౹౹ 80087 79199, 97012 51992.

Sr/Jr ఫైనాన్స్ కం౹౹లో అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డెటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ౹౹ 13-18 వేలు. రూం+ మీల్స్ ఫ్రీ. Q: 10th to PG. బైక్ సౌకర్యం కలదు. M/F. 7097123016, 7097723016.

ముసలివారికి, మంచానఉన్న వారికి సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం + వసతి + జీతం. ✆ 91216 39596, 90630 10428.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు సేల్స్, కలెక్షన్, జూనియర్ టెక్నీషియన్స్ కావలెను. భీమవరం, Contact Cell: 73373 85503.

భీమవరం శ్రీశ్రీనివాసా మినీ ట్రాన్స్‌పోర్ట్ నందు పనిచేయుటకు లైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 98481 05141, 99519 77222.

Idea కంపెనీ నందు ఏలూరు నగరంలో సేల్స్ ప్రమోటర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. శాలరీ 10 వేలు to 12 వేలు. స్మార్ట్ ఫోన్ కలిగి ఉండవలెను. ✆ 98481 03805.

Idea కంపెనీ నందు జంగారెడ్డిగూడెం, పరిసర ప్రాంతాలలో సేల్స్ ప్రమోటర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. జీతం: 10 to 12 వేలు, స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలి. ✆ 98481 03196.

తాడేపల్లిగూడెం బ్రాంచి నందు శ్రీరామ్ సిటి యూనియన్ ఫైనాన్స్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతమైన యువతి యువకులు కావలెను. Cell: 96039 56333, 89789 23186.

TOURS & TRAVELS

Buy 1 Tour Get 1 Tour Free. వినాయకచవితి ఆఫర్. మలేషియా 4 Days Tour. Aug. 30th లోపు బుక్‌చేసుకొని, 1st Dec. తర్వాత Travel చేస్తే థాయిలాండ్ 3 నైట్స్ Free. అమరావతి టూర్స్, విజయవాడ. ✆ 95157 86419.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

గోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై౹౹
తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై౹౹

త్వరలో డిజిటల్ తరగతుల ఏర్పాటుకు కృషి

డీఎన్నార్ కళాశాల రోడ్డు (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెంకటేశ్వర బధిరోన్నత పాఠశాలలో త్వరలో డిజిటల్ తరగతి ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీ తోట సీతారామలక్ష్మి ప్రకటించారు. బుధవారం పాఠశాల ఆవరణలో బధిర విద్యార్థులకు జిల్లా సర్వశిక్ష అభియాన్ నిధుల నుంచి 147 వినికిడి యంత్రాలు ఉచితంగా అందించే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీతారామలక్ష్మి సౌజన్యంతో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు. శాసన సభ్యుడు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్ ఇటువంటి కేంద్రాలకు నిధులు ఇవ్వడం అభినందనీయమన్నారు. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఎస్ఏ ద్వారా సుమారు రూ. 2 లక్షలతో వినికిడి యంత్రాలు కొని అందజేశామని వివరించారు. సంఘ సేవకుడు చెరుకువాడ రంగసాయి, పాఠశాల ప్రిన్సిపల్ ఎం.రాజశేఖర్, ఎస్ఎస్ఏ జిల్లాసమన్వయకర్త ఎస్.మీర్జా పాల్గొన్నారు.



వినికిడి యంత్రాలు, ఏకరూప దుస్తుల పంపిణీలో ఎంపీ, ఎమ్మెల్యే

జిల్లాలో 8.6 మి.మీ సగటు వర్షపాతం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో గడిచిన 24 గంటల్లో 8.6 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి బాలకృష్ణ తెలిపారు. అత్యధికంగా ఉంగుటూరు మండలంలో 54.8 మి.మీ వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. మండలాలవారీగా వర్షపాతం వివరాలు (మిల్లీమీటర్లలో) ఇలా ఉన్నాయి. నల్లజర్ల- 51.2, గోపాలపురం- 44.2, దేవరపల్లి- 45.4, ఏలూరు- 24.2, దెందులూరు- 18.6, నిడమర్రు- 22.4, కాళ్ల- 25, జంగారెడ్డిగూడెం- 16.4, బుట్టాయిగూడెం- 27, జీలుగుమిల్లి- 4, కె.కోట- 4.2, ద్వారకాతిరుమల- 2, చాగల్లు- 16.2, నిడదవోలు- 2.2, భీమడోలు- 5.2, పెదవేగి- 16.8, ఆకివీడు- 9.2, ఉండి- 4.2, మొగల్తూరు- 8.6.

చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ.100
బొచ్చె	– రూ.105
మోసు	– రూ.60
ఫంగస్	– రూ.60
కొర్రమేను	– రూ.350
పండుగొప్ప	– రూ.380
పీతలు	– రూ.500

వెనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ.730
30 కౌంటు	– రూ.420
40 కౌంటు	– రూ.380
50 కౌంటు	– రూ.330
60 కౌంటు	– రూ.310
70 కౌంటు	– రూ.280
80 కౌంటు	– రూ.270
90 కౌంటు	– రూ.240
100 కౌంటు	– రూ.210

నిమ్మకాయల ధరలు

ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ. 3800
మోడల్(సగటు)	రూ. 2800
కనిష్ఠం	రూ. 1400

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -84, రిటైల్ ధర -99, చికెన్ విత్ స్కిన్ - 139, చికెన్ స్కిన్‌లెస్ - 163

బంగారం, వెండి ధరలు

10 గ్రాములు	23–08–17	22–08–17
22 క్యారెట్ల బంగారం	రూ. 27,705	రూ. 27,635
24 క్యారెట్ల బంగారం	రూ. 29,630	రూ. 29,560
వెండి కిలో	రూ. 39,320	రూ. 39,320

పాలకొల్లు కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	9,300
పాత కాయ చిన్నసైజు	8,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	8,300
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

పొగాకు ధరలు

జిల్లాలోని అన్ని పొగాకు వేలం కేంద్రాల్లో బుధవారం జరిగిన పొగాకు అమ్మకాలధరలు కేజీ ఒక్కింటికి రూ.లలో.

వేలం కేంద్రం	గరిష్ఠ ధర	కనిష్ఠ ధర	సగటు ధర
దేవరపల్లి	193	105	172.19
గోపాలపురం	197	103	173.13
కొయ్యలగూడెం	196	107	170.31
జంగారెడ్డిగూడెం–1	192	107	169.58
జంగారెడ్డిగూడెం–2	196	100	159.72

శ్రీవారి సేవ

వసతి.. రూ.500: అక్టోబరు 30 నుంచి డిసెంబరు 21 వరకు ఖాళీలున్నాయి.
రూ.100: అక్టోబరు 30 నుంచి డిసెంబరు 21 వరకు ఖాళీలున్నాయి.
రూ.50: ఖాళీలు లేవు.
శ్రీనివాసం(రూ.200): అక్టోబరు 11, 12, 16, 25 నుంచి డిసెంబరు 21 వరకు ఖాళీలున్నాయి.
దర్శనం.. రూ.300 (శీఘ్ర దర్శనం): ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 1 వరకు, 6 నుంచి 8 వరకు, 10 నుంచి 18 వరకు, 20, 21, 22, 25, 26, అక్టోబరు 2 నుంచి 5 వరకు, 9 నుంచి 13 వరకు, 15 నుంచి నవంబరు 30 వరకు ఖాళీలున్నాయి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు ఏలూరు: 08812-232073
ప్రతి మంగళవారం సెలవు వెబ్‌సైట్: www.ttdsevaonline.com



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శైలజ

తప్పులు సరిదిద్దుకుని జీవితాన్ని సార్థకం చేసుకోండి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: క్షణికావేశంలో తప్పులు చేసినా వాటిని సరిదిద్దుకుని జీవితాన్ని సార్థకం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె. శైలజ అన్నారు. ఏలూరు కారాగారాన్ని ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీల కోసం తయారు చేస్తున్న ఆహారపదార్థాలను, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడారు. పొరపాట్లు చేయటం సహజమని.. వాటిని సరిదిద్దుకునేందుకు ప్రయత్నించాలన్నారు. జైలునుంచి బయటకు వచ్చాక సత్ప్రవర్తనతో మెలిగి కుటుంబ సభ్యులతో సుఖంగా జీవించాలన్నారు. కేసులకు సంబంధించి ఉచిత న్యాయ సహాయం కావాలంటే న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చలో విజయవాడ గోడపత్రం విడుదల చేస్తున్న న్యాయవాదులు

27న న్యాయవాదుల చలో విజయవాడ

తాలూకాఫీసురోడ్డు (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయిర్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో ఈ నెల 27న విజయవాడలో నిర్వహించే జాతీయ సదస్సుకు న్యాయవాదులందరూ తరలిరావాలని ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు బుధవారం కోరారు. భీమవరం పట్టణంలోని స్నేహ లా కార్యాలయంలో చలో విజయవాడ గోడపత్రం విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెదేపా న్యాయవాదులకు సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని హామీ ఇచ్చి మూడేళ్లు కావొస్తున్నా ఏమీ చేయలేదని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ఐఏఎల్ పట్టణ అధ్యక్షుడు అద్దంకి రాజేష్, కార్యదర్శి బి.భాస్కర్, కెనడీ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



ఏపీజీఎల్ఐ విధివిధానాలపై రూపొందించిన పత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఏపీజీఎల్ఐతో ఉద్యోగులకు ప్రయోజనాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీమా సంస్థ (ఏపీజీఎల్ఐ) ద్వారా ఉద్యోగులకు పలు ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు ఆ సంస్థ సంచాలకుడు బి.కన్నారావు చెప్పారు. ఏపీజీఎల్ఐ విధివిధానాలపై అవగాహన సదస్సును ఏలూరులో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నారావు మాట్లాడుతూ పాలసీదారులకు అత్యధిక శాతం బోనస్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీరాజ్, పురపాలక కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీజీఎల్ఐ సేవలు అందిస్తోందన్నారు. పాలసీదారులు తమ వేతనంలో 20 శాతం వరకు ప్రీమియంగా చెల్లించవచ్చని చెప్పారు. ప్రస్తుతం తక్కువ మొత్తంలో చెల్లిస్తున్న ఉద్యోగులు ఎక్కువ మొత్తంలో పాలసీ ప్రీమియం చెల్లించేందుకు సమ్మతిస్తే అందుకు తగిన ప్రతిపాదనలను విధిగా పంపాలన్నారు. ఏపీజీఎల్ఐ ఉప సంచాలకుడు జాన్ రత్నం మాట్లాడుతూ ఎండోమెంట్ పాలసీలకు సంబంధించి ప్రతి వెయ్యి రూపాయలకు వార్షిక బోనస్‌గా రూ. వంద చెల్లిస్తున్నట్లు తెలిపారు. www.apgli.ap.in వెబ్‌సైట్ ద్వారా పాలసీ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఏపీఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎస్ హరనాథ్, సీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మూత వేశారు... మాట మరిచారు!

(మొదటిపేజీ తరువాయి) మార్పు చేసిన తర్వాత ప్రాంతం మొత్తం ఇప్పుడు తీవ్ర దుర్గంధ భరితంగా మారిపోయింది. గత ఐదేళ్లలో దీని లోపల భాగాన్ని ఒక్కసారి కూడా అధికారులు శుభ్రం చేయించలేదు. దీంతో ఒక్కోసారి దాని లోపలి నుంచి దుర్వాసనతో నిండిన వాయువులు ఆ ప్రాంతమంతా వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఆ వాయువుల వల్ల ఇంట్లో ఉండలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు వాపోతున్నారు. పైగా ఇక్కడే కొంత మంది ఇష్టానుసారంగా ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్తున్నారు. అయినా పట్టించుకునే నాదుడు కరవయ్యాడు.



క్లోజ్‌డ్ డ్రెయిన్ ముగిసిన చోట అధ్వానంగా ఉన్న పరిస్థితి



గతంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో కుళ్లిన నీటితో నిండి ఉన్న రాయలం డ్రెయిన్

ఆక్రమణలు...
అసాంఘిక కార్యకలాపాలకు నిలయం

మంచి ఉద్దేశంతో కోట్లు వెచ్చించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన క్లోజ్‌డ్ నిర్మాణం ప్రస్తుతం ఆక్రమణలకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిపోయింది. దీనికి ఒక పక్క గతంలో ప్రణాళిక లేకుండా నీడనిచ్చే చెట్లకు బదులు కాగితం పూలవంటి మొక్కలు వేశారు. అవి గుబురుగా పెరగడంతో నిర్మాణంపై భాగంలో ఏమి జరుగుతుందో ప్రధాన రహదారిపై వెళ్లేవారికి కనిపించే అవకాశం లేకుండాపోయింది. దాన్ని అవకాశంగా చేసుకుని ఈ యేడాది ప్రారంభంలో కొందరు ఇక్కడ ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. అప్పట్లో అది పెను సంచలనంగా మారింది. డ్రెయిన్‌కు అతి చేరువలో ఒక మద్యం దుకాణం ఉంది. అక్కడ మద్యం కొనుగోలు చేసిన మందుబాబులు దర్జాగా ఈ నిర్మాణంపై చేరి రాత్రుళ్లు మద్యపానం చేస్తున్నారు. దీంతో ఈ డ్రెయిన్‌కు మరో పక్క సామాన్యులు రాకపోకలు సాగించేందుకు సందేహిస్తున్నారు. దీన్లో గతంలో ఒక యువకుడు ప్రమాదవశాత్తు పడిపోయాడు. దానిలోపల ఉన్న విషవాయువుల వల్ల పడిన కొద్ది సేపట్లోనే ప్రాణాలు కోల్పోయాడు. క్లోజ్‌డ్ ప్రాంతం మాత్రమే కాకుండా డ్రెయిన్‌ను చాలా చోట్ల కొంత మంది వ్యక్తులు ఇష్టానుసారంగా ఆక్రమించారు. కొన్ని చోట్ల వ్యాపారులు వారి సౌకర్యార్థం ఆక్రమిస్తే కొన్ని చోట్ల కొంత మంది ఇళ్లు నిర్మించుకున్నారు. దీంతో రాను రాను రాయలం డ్రెయిన్ కుదించుకుపోతోంది. దాని వల్ల వర్షాకాలం వరదల సమయంలో మురుగునీరు సక్రమంగా ముందుకు సాగే మార్గం లేక ఎగువన ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. అయినా డ్రైనేజి శాఖాధికారుల్లో ఏ మాత్రం చలనం కనిపించడం లేదు.

అణువణువూ కాలుష్యకారకం

రాయలం డ్రెయిన్‌లో మురుగు నీరు అణువణువూ కాలుష్యకారకమని చెప్పాలి. ఎగువన ఒక రైస్‌మిల్లు వల్ల ఇది మొదట కాలుష్యానికి గురవడం ప్రారంభమైంది. తర్వాత కాలంలో రెండో పట్టణంలో నివాసాల నుంచి నిత్యం వచ్చే మురుగు వ్యర్థాలు, కొన్ని ఆస్పత్రుల నుంచి నేరుగా ప్రమాదకర వ్యర్థాలు దీనిలో వదలడంతో డ్రెయిన్‌లో నీరు భయంకరంగా మారిపోయింది. కొవ్వాడ గ్రామ పరిధిలో ప్రారంభమయ్యే రాయలం డ్రెయిన్ రెండో పట్టణం, రాయలం ప్రాంతం మీదుగా వెళ్తూ గొల్లవానితిప్ప గ్రామ పరిధిలో యనమదుర్రు డ్రెయిన్‌లో కలుస్తుంది. మొత్తం 13.7 కిలోమీటర్లు పొడవున్న ఈ డ్రెయిన్ నీటిని పూర్వం కొవ్వాడ, నరిసంహపురం, రాయలం, గొల్లవానితిప్ప ప్రాంతాల రైతులు సాగు అవసరాలకు విరివిగా ఉపయోగించేవారు. ఇప్పుడైతే కనీసం ఆ నీటిని దగ్గరుండి చూడాలన్నా భయపడాల్సిందే.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై డ్రైనేజి శాఖ డీఈ సుజాత స్పందిస్తూ డ్రెయిన్ ఆక్రమణల్లో ఉన్న విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. క్లోజ్‌డ్ నిర్మాణం పరిరక్షణకు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

మహిళా సిబ్బందిపై వేధింపులు

ట్రామాకేర్ ఉద్యోగిపై చర్యలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ట్రామాకేర్ సెంటర్ ఉద్యోగిని ఆసుపత్రి అధికారులు తాత్కాలికంగా విధుల నుంచి తొలగించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి ట్రామాకేర్ విభాగంలో ఎంఎన్‌వోగా పనిచేస్తున్న ఎం. రాంబాబు అలియాస్ రాంబో ఇటీవల రాత్రి విధుల్లో ఉన్న సమయంలో సులభ్ కాంప్లెక్స్ వద్ద ఓ మహిళా సిబ్బంది పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆ మహిళ ఆసుపత్రి పపర్యవేక్షకుడికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై పర్యవేక్షకుడు డాక్టర్ ఏవీఆర్ మోహన్ తగు విచారణ చేయించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న రాంబాబును కూడా ప్రశ్నించి వివరాలు సేకరించారు. అనంతరం అతడిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగించారు. ఇదిలా ఉండగా రాంబాబు గతంలో కూడా అనేకమంది మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడే వాడని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలోనూ ఓ మహిళ ఇతడిపై ఫిర్యాదు చేయగా సస్పెండ్ చేశారని.. తరువాత మళ్లీ విధుల్లో చేరినట్లు తెలిసింది. ఈ అంశంపై డాక్టర్ ఏవీఆర్ మోహన్‌ను వివరణ కోరగా రాంబాబుపై ఆరోపణల నేపథ్యంలో ప్రాథమిక విచారణ జరిపామన్నారు. దీని ఆధారంగా తాత్కాలికంగా విధుల నుంచి తొలగించినట్లు చెప్పారు. ఈ అంశంపై సమగ్ర విచారణకు కమిటీని వేశామన్నారు. నేరం రుజువైతే అతడిని విధుల నుంచి శాశ్వతంగా తొగిస్తామని తెలిపారు.

మెట్ట సాగు... మందగమనం

(మొదటిపేజీ తరువాయి) మూడోవారం నాటికి 1.23 టీఎంసీలు మాత్రమే నీరు అందుబాటులో ఉంది. ప్రస్తుత సాగు నిమిత్తం ఎర్రకాలువ కింద కుడి, ఎడమ కాలువలకు చెరో 50 క్యూసెక్కులు చొప్పున నీరు విడుదల చేశారు. దీనిద్వారా సుమారు 15 వేల ఎకరాలకు నీరు వెళుతుందని ఆశిస్తున్నారు. మొదటి తడిగా ఈ నీరు సరిపోతున్నప్పటికీ ప్రస్తుతం పైనుంచి నీరు రాకపోవడం ఇబ్బందులకు గురిచేస్తోంది. కానీ వర్షాలు అడపాదడపా కురుస్తున్న దరిమిలా నీరు రావచ్చనే ఆశతో ఉన్నారు. ఇక్కడ పరివాహక ప్రాంతంలో కంటే ఖమ్మం ప్రాంతంలో వర్షాలు కురిస్తేనేగాని ఈ ప్రాజెక్టుకు అనుకున్న స్థాయిలో నీళ్లు రావు.

చిన్న జలాశయాలదీ అదేతీరు..

కొవ్వాడ జలాశయం పరిస్థితి ఇదేవిధంగా ఉంది. కొవ్వాడలో 0.5 టీఎంసీలు సామర్థ్యం ఉండగా ఇప్పటికి కేవలం 0.043 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. 90 మీటర్లుగానూ 82 మీటర్లు మాత్రమే ఉండగా ఇది 88 మీటర్లు వస్తేనేగాని నీరు వదలే పరిస్థితిలేదు. దీనికింద సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా దీనికి ఈ సీజన్‌లో నీరు ఇవ్వాలంటే పైన వాగు పరివాహక ప్రాంతాల్లో అధికంగా వర్షాలు కురవాల్సి ఉంది. అయితే ప్రస్తుతం ఆ స్థాయిలో చినుకు జాడ కనిపించడంలేదు. ఏజెన్సీలో ప్రతీరోజూ ఎంతో కొంత వర్షం కురుస్తున్నా అది ప్రాజెక్టు నిండేస్థాయిలో కురవడంలేదు. తమ్మిలేరు పరిస్థితి కూడా ఇదేతీరుగా ఉంది. ఈ జలాశయం సామర్థ్యం 3 టీఎంసీలుకాగా 0.28 టీఎంసీలు మాత్రమే ఉంది. దీనికింద కూడా సుమారు 10 వేల ఎకరాలు సాగు ప్రశ్నార్థకంగా మారింది. మొత్తంగా ఈసారి వర్షాభావ పరిస్థితులు రైతుల సాగు విషయంలో అస్పష్టతను సూచిస్తున్నాయి. అయితే ఏదోవిధంగా సాగునీరు ఇవ్వాలని అధికారులు కృషిచేస్తున్నారు.

మూలిక..



నిత్యం మనం ఎన్నో రకాల మొక్కలు చూస్తుంటాం.. వాటిలో అత్యధికం ఔషధ విలువలు కలిగనవే అని తెలిసినా అవి ఏ రోగానికి ఉపయోగపడతాయో.. ఎలా వినియోగించాలో తెలియదు. దీంతో ఎంతో విలువైన ఆయుర్వేద మూలికలు మన కళ్ల ముందే ఉన్నా సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం. ఈ నేపథ్యంలో ఔషధ మొక్కలను గుర్తించడంతో పాటు వాటి ఉపయోగాలు, ఔషధాల తయారీ, వినియోగం తదితర అంశాలపై యువ ఇంజినీర్లు పరిశోధనలు చేస్తున్నారు. సాధారణంగా మన చుట్టుపక్కల ప్రాంతాల్లో లభించే ఔషధ మొక్కలతో పాటు అటవీ ప్రాంతాల నుంచి మరికొన్నింటిని తీసుకొచ్చి సంరక్షిస్తున్నారు భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు. దీనికోసం కళాశాలలో ప్రత్యేక ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇప్పటికే పలు రకాల ఔషధాలను కూడా తయారు చేశారు.

యువ మూలిక..!

ఆయుర్వేద మొక్కలపై పరిశోధనలు ఔషధాల తయారీలో విద్యార్థులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

కళాశాల ఆవరణలో ఆయుర్వేద ఎక్సలెన్సీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. లైఫ్ సైన్సులో భాగంగా మొక్కల నుంచి ఔషధాల తయారీపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పీజీ కోర్సుల ఇన్‌ఛార్జి డాక్టర్ ఐ. హేమలత, ఐ. చలపతి పర్యవేక్షణలో విద్యార్థులు వీటిపై పరిశోధన చేస్తుంటారు.



తయారు చేసిన ఔషధాలు

పలు రోగాల నివారణకు..

జ్వరం, చక్కెర వ్యాధి, ఉబ్బసం, మూత్రపిండాల సంబంధిత, తలనొప్పి, తదితర వ్యాధులకు చర్మ వ్యాధులకు ఇక్కడ ఔషధాలు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఆయుర్వేద వైద్య చికిత్స నిపుణులు పరిశీలించిన అనంతరం ఉపయోగిస్తున్నారు. వీటితో పాటు దోమల నివారణకు ఉపయోగించే పొగ నిచ్చే అగరబత్తీలు, లేపనాలను విద్యార్థులు తయారు చేశారు. దంతాల సంరక్షణకు, పాదాల పగుళ్ల నివారణకు, పాముకాటు వేస్తే విషం విరుగుడుకు, చర్మవ్యాధుల నివారణకు, ముఖ సౌందర్యానికి పలు లేపనాలను కూడా తయారు చేసినట్లు పర్యవేక్షకులు చెబుతున్నారు.



ఇదే కృష్ణ మర్రి..

అరుదుగా కనిపించే మొక్కల్లో కృష్ణమర్రి ఒకటి. అటవీ ప్రాంతాల్లో ఉండే ఈ మొక్క ఆకు, బెరడు, వేరు ఇలా ప్రతీది ఔషధమే. విచిత్రమేమంటే దీని ఆకు కూడా జేబు ఆకృతిలో ఉంటుంది.

తాళపత్ర గ్రంథాల ఆధారంగా..

పాముకాటుకు సైతం పిండి రూపంలో ఔషధం అందుబాటులో ఉంది. ఇక్కడకు ప్రకాశం, నెల్లూరు తదితర ప్రాంతాలకు చెందిన వారు వచ్చి ఔషధాలను తీసుకెళ్తుంటారు. వారు చెప్పిన రోగానికి అవసరమైన ఔషధాలను ఎలా తయారు చేయాలో తాళపత్రాల్లో చదివి చూర్ణాలు లేపనాలు చేసి అందజేస్తుంటారు. వీటికి సంబంధించిన తాళపత్రాలను వేరువేరు ప్రాంతాల నుంచి సేకరించాం. **-డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రధానాచార్యుడు, ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల**

ఇతర ప్రాంతాల నుంచి సేకరించి..

అటవీ ప్రాంతాలకు వెళ్లి ఏ మొక్క ఉపయోగం ఏమిటో తాళపత్రాల ద్వారా పరిశీలిస్తాం. వాటిని ప్రయోగశాలకు తీసుకొచ్చి ఆకులు, కాండాలు, వేరుభాగాల నుంచి ద్రవ రూపంలో ఔషధాన్ని తయారు చేస్తాం. ప్రకృతిలో లభించే ఏ మొక్క అయినా ఏదో విధంగా ఉపయోగపడుతుంది. అయితే దాన్ని ఎందుకు.. ఎలా ఉపయోగించాలో తెలియకపోవడమే సమస్యగా మారుతోంది. విద్యార్థులు కూడా బృందంగా ఏర్పడి ప్రయోగాల్లో పాల్గొంన్నారు. ఔషధాల తయారీలోనూ భాగస్వామ్యం... **-ఐ.చలపతి, ప్రయోగశాల పర్యవేక్షకుడు**

మూలాలు తెలుసుకోవాలనే సంకల్పం



నెట్‌లో ఔషధాల మొక్కల కోసం వివరిస్తున్న దృశ్యం

మన చుట్టుపక్కల లభ్యమయ్యే కొన్ని వనమూలికలు, ఆకులను కొందరు తలనొప్పి తగ్గడానికి, ఆహారం జీర్ణం కావడానికి ఉపయోగిస్తుంటారు. ఇలా సామాన్యులకు సైతం తెలిసిన వైద్యం ఆయుర్వేదమని చెప్పొచ్చు. దీని మూలాలను తెలుసుకోవాలనే సంకల్పంతో కళాశాల యాజమాన్యం సహకారంతో తాళపత్ర గ్రంథాలను సేకరిస్తున్నాం. వాటిలో ఏ మొక్కను ఎందుకు ఉపయోగించాలో రాసి ఉంటుంది. దాన్ని చదివి ఔషధం తయారు చేస్తుంటాం. **-డాక్టర్ ఐ.హేమలత, ప్రయోగశాల పర్యవేక్షకురాలు**

ద్రవ రూపంలో తయారు చేస్తూ..

అటవీ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మొక్కలను కళాశాల ఆవరణలో ప్రత్యేక ప్రాంగణంలో పెంచుతున్నాం. వాటిని సంరక్షించి ద్రవ రూపంలో ఔషధం తయారు చేస్తుంటాం. దీనికి ప్రయోగశాలలో ఉన్న వసతులు సద్వినియోగం చేసుకుంటాం. **- సతీష్ బృందం**

ఎలాంటి రోగానికైనా..



ఈ పాదును చూడండి.. దీనిపేరు **మధునాశిని**. అంటే తియ్యటి పదార్థాన్ని నాశనం చేసేది. అదే నండీ.. చక్కెర వ్యాధి నివారణకు ఉపయోగించే ఔషధం. అటవీ ప్రాంతాల్లోనే కాదు మన నివాసిత ప్రాంతాల్లోనే ఇది అందుబాటులో ఉంటుంది. కానీ దీనిని ఎందుకు, ఎలా ఉపయోగిస్తారో తెలియక నిరుపయోగం అయిపోతుంది. దీని ఆకు తిన్న తరువాత సుమారు మూడు గంటల వరకు తియ్యని పానకం, పంచదార తీసుకున్నా తియ్యదనమే తెలియదని దీనిపై పరిశోధనలు చేసిన అధ్యాపకులు చెబుతున్నారు. కిడ్నీలో రాళ్ల సమస్యకైనా, పక్షవాతంతో బాధపడుతున్నా, మతిమరుపుతో ఇబ్బందిపడుతున్నా, కాళ్లు, చేతులు, నడుం నొప్పులైనా ముందుగా ఈ ప్రయోగ కేంద్రంలో వివరిస్తే ఔషధాన్ని తయారు చేసి ఆయుర్వేద వైద్య నిపుణుల పరీక్షల అనంతరం రోగులకు అందజేస్తున్నారు.

విత్తనాల నుంచి..



విత్తనాల నుంచి ఔషధం తీసే విధానం వివరిస్తూ...

కొన్ని రకాల వృక్షాల కాయలు, విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. సాధారణంగా గింజలంటే ఎందుకూ పనికిరానివిగా భావిస్తుంటాం. వాటిని ద్రవ, పిండి పదార్థాలుగా మార్చి రుగ్మతలకు ఔషధంగా ఉపయోగిస్తుంటాం. ఆయుర్వేద నిపుణుల పర్యవేక్షణలో వీటిని వినియోగించన తరువాత మాత్రమే అవి ఏవిధంగా ఉపయోగపడ్డాయో వివరిస్తున్నారు. **- డాక్టర్ గోపి**

ఓ మట్టి గణపయ్యా.. నీ బంట్లు మేమయ్యా



తాము తయారుచేసిన వినాయక ప్రతిమలతో ఏలూరు కె.పి.డి.టి. నగర పాలక పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



మట్టి ప్రతిమలు చూపుతున్న తేతలి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు



నరసాపురం పట్టణంలో...



ఆచంటలో ప్రతిమల తయారీలో విద్యార్థులు



ఏలూరులో విద్యార్థుల చైతన్య ప్రదర్శన



చిన్నారులు రూపొందించిన బొమ్మలు

గణనాథుని రూపం ప్రకృతికి ప్రతిరూపం. వినాయక చవితి పూజా విధానం కూడా ప్రకృతిసిద్ధ అంశాలతోనే ముడిపడి ఉంటుంది. పూర్వం పెద్దలంతా దీనిని ఆచరించేవారు. కాలక్రమంలో చోటు చేసుకున్న మార్పులతో మట్టి ప్రతిమల స్థానంలో రసాయన మిశ్రమాలతో, హానికారక రంగులతో తయారు చేసిన విగ్రహాలను వినియోగిస్తున్నారు. ఏటా లక్షల సంఖ్యలో తయారవుతున్న ఇలాంటి విగ్రహాలతో జల వనరులు, భూవాతావరణం కలుషితమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పర్యావరణ హితంగా మట్టి ప్రతిమలతోనే పండుగ జరుపుకొనేలా ప్రజల్లో చైతన్యం నింపేందుకు 'ఈనాడు' ఆధ్వర్యంలో పలు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తమ చిట్టిచేతులతో మట్టి ముద్దలను ముచ్చటైన గణపతి ప్రతిమలుగా తీర్చిదిద్దారు. చైతన్య ప్రదర్శనలు నిర్వహించి స్థానికుల్లో స్ఫూర్తి నింపారు.

-ఏలూరు నగరం, న్యూస్‌టుడే

విజయములివ్వు విఘ్నేశా..!



పెదకాపవరం ఉన్నత పాఠశాలలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మట్టికి రూపం..

పర్యావరణానికి ప్రాణం

'ఈనాడు' ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలు





ముచ్చటగా మట్టి ప్రతిమ

ఏక దంతాయ.. విభిన్న రూపాయ..



ఆకివీడు జడ్పీ పాఠశాలలో జరిగిన ప్రతిమల తయారీ పోటీల్లో విద్యార్థులు సృజనాత్మకత చాటుకున్నారు. ఆకులు, మట్టి, మైదాపిండి, కాయగూరలతో విగ్రహాలను రూపొందించి ఔరా అనిపించారు.

మన్ను ప్రతిమలు.. అలరించే ఆకృతులు

బంధంచర్ల (టి.నరసాపురం), న్యూస్‌టుడే

కాలుష్య కోరల నుంచి పర్యావరణాన్ని పరిరక్షించటం అందరి బాధ్యత. పండుగల పేరుతో పర్యావరణానికి హాని కలిగించటం సమాజానికి ప్రమాదకరం. ముఖ్యంగా వినాయక చవితి ఉత్సవాలకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనాలతో చేసే గణేశుని విగ్రహాల వల్ల పర్యావరణానికి మరింత ముప్పు వాటిల్లుతుంది. గత కొద్దికాలంగా ప్రజల్లో పర్యావరణంపై అవగాహన కలిగింది. గణేశుని ఉత్సవాలకు మట్టి విగ్రహాల వినియోగం పెంచారు. అందులో భాగంగానే బంధంచర్లకు చెందిన ఓ కుటుంబం మట్టికి రూపం ఇస్తూ వినాయక విగ్రహాలు తయారు చేస్తూ, జీవనం సాగిస్తూ పర్యావరణ పరిరక్షకులుగా మారింది.

టి.నరసాపురం మండలం బంధంచర్లకు చెందిన బుడుమూరి పాపారావు కుటుంబం గత పదేళ్ళుగా మట్టి విగ్రహాల తయారీకి పేరుగాంచింది. స్థానిక చెరువు నుంచి సేకరించిన బంకమట్టితో ఏకదంతుడికి ఉన్న అన్ని రూపాలను ఇక్కడ తయారు చేస్తారు. వీటి తయారీలో కేవలం గడ్డి, హానికరం



గణేశుని విగ్రహం తయారు చేస్తున్న పాపారావు

కాని రంగులను వినియోగించటం వల్ల ఈ చుట్టుపక్కల వారితో పాటు ఖమ్మం, అశ్వారావుపేట, దమ్మపేటల నుంచి ఔత్సాహికులు వీటిని కొనుగోలు చేస్తుంటారు.

అలరించే ఆకృతులతో విగ్రహాలు

పాపారావు కుటుంబ సభ్యులు వినాయక చవితి ఉత్సవాలతో పాటు, దసరా ఉత్సవాలకు గణేశుని, అమ్మవార్ల విగ్రహాలను వివిధ ఆకృతులలో తయారు చేస్తుంటారు. మూడు అంగుళాల ఎత్తు కలిగిన విగ్రహాల నుంచి అయిదు అడుగుల ఎత్తుగల మట్టి విగ్రహాలు తయారు చేయటం వారి ప్రత్యేకత. చిన్న, చిన్న మట్టి విగ్రహాలను గ్రామంలోని భక్తులు కొనుగోలు చేయగా మిగిలిన వాటిని భక్తులకు వారు ఉచితంగా అందచేస్తుంటారు.

పర్యావరణంతో పాటు కుటుంబానికి ఆసరా

వినాయక చవితి, దసరా వంటి పండులకు గత పదేళ్లుగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను భక్తులకు అందిస్తున్నాం. పర్యావరణ పరిరక్షణలో పాలుపంచుకోవటమే కాక కుటుంబానికి ఆసరాగా ఉంటుంది. రసాయనాలను అస్సలు వినియోగించకపోవటం వలన పలు ప్రాంతాల ప్రజలు వీటిని మక్కువతో కొనుగోలు చేస్తుంటారు. **- బడుమూరి పాపారావు, మట్టి విగ్రహాల తయారీదారుడు, బంధంచర్ల.**

మృణ్మయం.. గణనాయకం!

గవరవరం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: భావి భారత గురువులు మట్టి మేలు తలపెట్టారు. గవరవరంలోని సాకేత్ విద్యాసంస్థలో ఛాత్రోపాధ్యాయులు, విద్యార్థులు భిన్నరూపాలతో కూడిన విఘ్నేశ్వరుడి ప్రతిమలను సుమారు 100కు పైగా తయారు చేశారు. 'ప్రకృతి పూజకు మట్టి ప్రతిమలు మేలు' పేరున తయారీ పోటీలను నిర్వహించారు. కళాశాల ఛైర్‌పర్సన్ ఎస్ఆర్ఆర్ పద్మావతి సుభద్ర, కరస్పాండెంటు నరసింహరాజు పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.

ప్రకృతి పూజకు మేలు



వినాయకుడు పార్వతిదేవి తనయుడు. పార్వతి అంటే ప్రకృతి రూపం. ప్రకృతి సుతుడి పూజకు మట్టి ప్రతిమలే మేలు. హాని కలిగించే రసాయనాల విగ్రహాల వినియోగం విడనాడాలి. ఇదే విషయంపై మా గ్రామాల్లో అవగాహన కల్పిస్తాం. **- వి.శివ నాగరాజు, వి.దుర్గాదేవి, హిందీ పండిత ఛాత్రోపాధ్యాయులు**

జలచరాలకు హాని



వినాయకుడి పుట్టుక నలుగు పిండి నుంచి జరిగింది. దీనికి ప్రతిరూపమే మా పుష్ప గణపతి. విషపూరిత రసాయనాలను నదుల్లో కలపడం వల్ల జలచరాలకు హాని కలుగుతుంది. తాగునీరు కలుషితం అవుతుంది. **- కె.సంజన, ఎ.వరలక్ష్మి ఛాత్రోపాధ్యాయినులు, బయ్యనగూడెం.**

పెద్ద పెద్ద చెవులతో..



పెద్ద పెద్ద చెవులు, తొండంతో బుజ్జి ప్రతిమను తయారు చేశాం. ఈ మట్టి ప్రతిమలతోనే పూజలు చేస్తాం. ఇరుగు పొరుగు వారికి మరికొన్ని మట్టి ప్రతిమలను చేసి పంచుతాం. **- జి.ఆదిలక్ష్మి, జె.మోక్షిత్**

వివేకంతోనే వరసిద్ధి



చవితికి మట్టి ప్రతిమల వినియోగమే మేలు. ప్రకృతిలో భాగమైన రకరకాల పత్రాలతో పూజలు చేయడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆ విషయాలను వివేకంతో తెలుసుకుంటే మంచిది. **- బి.దుర్గాభవాని, టి.శ్రావణి, ఎం.తేజస్విని, బి.కవిత**

హాయ్! బుజ్జీ!!

కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్...
బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్...
తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్...
వివరాలు చదివేయమంటున్నాయ్...

చుకుచుకు కాదు... రయ్ రయ్!

1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మొనీ సీఆర్‌హెచ్ 380ఏ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్ఆర్ కింగ్డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్స్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని ఢిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటి వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

> మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేడు
> – గౌతమ బుద్ధుడు

చిలిపి ప్రశ్న

రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?

- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?



నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- బి. రామారావు, నిజామాబాద్

కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం V□□	5. పెళ్లి V□□
2. గెలుపు V□□	6. అమ్మకం V□□
3. ఖరీదు V□□	7. నమ్మకం V□□
4. ఆశ్చర్యం V□□	8. పద్ధతి V□□

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు

గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లంలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

ఎందుకు? ఏమిటి? ఎలా?

గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ



జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు:

సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం

కవలలేరి: ఖ,గ

చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!

సుడోకు:

9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6



కృష్ణా గోదావరి జిల్లాల్లో విస్తరించి ఉన్న కొల్లేరు పరివాహక పల్లెలు గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్నాయి. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడిన కొల్లేరు ప్రస్తుతం కళ తప్పి..ప్రజారోగ్యంపై విషాన్ని చిమ్ముతోంది. యథేచ్ఛగా చేపల చెరువుల తవ్వకాల వల్లే మంచినీటి సంక్షోభం ఏర్పడిందని నిపుణులు చెబుతున్నారు. తాగునీరు కలుషితం కావడం వల్ల ప్రజలకు 80 శాతం రోగాలు వ్యాపిస్తున్నాయి. ఆయా గ్రామాల్లో ముఖ్యంగా మూత్రపిండ సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నాయి.

ప్రజారోగ్యంపై విషం..!

యథేచ్ఛగా చేపల చెరువుల తవ్వకాలు **డెల్టా ప్రాంతంలోనూ తీవ్రమవుతున్న మంచినీటి సమస్య**

భీమడోలు, నిడమర్రు, న్యూస్‌టుడే

రైతులకు పంట సిరులు అందిస్తూ.. ప్రకృతి ప్రేమికులను రమణీయ దృశ్యాలతో అలరించే కొల్లేరు నేడు నాటి వైభవాన్ని కోల్పోయింది. దీనికి సమీపంలో ఉన్న డెల్టా ప్రాంతం అంతా చేపల చెరువులమయంగా మారిపోయింది. కొల్లేరు పరివాహక ప్రాంతాల్లో విస్తరిస్తున్న చేపల, రొయ్య చెరువులు వేగంగా వరి చేలను తమలో కలిపేసుకుంటున్నాయి. అధికారిక లెక్కల మేరకే జిల్లాలో 1,20,987 ఎకరాల్లో చేపల, రొయ్యలు చెరువులు ఉన్నాయి. ఇక అనధికారికంగా విస్తరిస్తున్న చెరువులను లెక్కిస్తే రానున్న రోజుల్లోనే వరి చేలు పూర్తిగా కనుమరగయ్యే పరిస్థితులు ఉన్నాయి.

లక్ష్మీకటాక్షం.. వ్యాధులతో సతమతం..!

చేపల చెరువుల తవ్వకాలతో కొల్లేరు, డెల్టా ప్రాంతాల్లోని పల్లెలు ఆధునికతను సంతరించుకున్నాయి. తాటాకిళ్ల స్థానంలో భవంతులు వచ్చాయి. భూముల రేట్లు పెరిగాయి. బంగారు నగలు కూడా ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఇంత సంపద ఉన్నా కనీసం కడుపు నిండా తిండికి కంటి నిండా నిద్రకు కూడా దూరమవుతున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఊహించుకోవచ్చు. విస్తరించిన ఆక్వా పరిశ్రమ ప్రజారోగ్యాన్ని ఆవిరి చేస్తోంది.

నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామానికి చెందిన కోడే నాగయ్య మూత్ర పిండాలు దెబ్బతినడంతో మృతి చెందారు.

ఈ గ్రామానికే చెందిన ములగాల మాధవి మూడు పదుల వయస్సు నిండకుండానే మూత్రపిండాల సంబంధిత వ్యాధితో మృతి చెందింది.

బువ్వనపల్లి నెం.1 పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న మాద్దాల కొండ్రాజు కూడా మూత్ర పిండాల పాడవ్వడంతో నానా ఇబ్బందులు పడుతున్నాడు. జిల్లాలో సుమారు 25 వేలకు పైగా ఈ వ్యాధితో బాధ పడుతున్నారు.

చెరువులంటేనే మక్కువ : డెల్టా ప్రాంతంలో 23 మండలాలు ఉన్నాయి. రెండున్నర దశాబ్దాల కిందట డెల్టా ప్రాంతంలో ఎక్కడ చూసినా పరిశుభ్రమైన నీరు ఉండేది. ప్రధాన కాలువలు, పిల్ల కాలువలు, గ్రామాల్లో మంచినీటి చెరువుల్లో నీటిని దోసెళ్లతో తాగేవారు. ఈ ప్రాంతంలో ఎటుచూసినా పచ్చని వ్యవసాయ భూములు కళకళలాడేవి. అటువంటి ప్రాంతం నేడు కలుషితమైంది. ముఖ్యంగా చేపలు, రొయ్యలు పెంపకం చేపట్టిన తర్వాత పరిస్థితి మారింది. పంట కాలువ పక్కన రెండు పంటల పండే భూముల్లో చేపల పెంపకం చేపట్టకూడదు. పంట కాలువల్లోకి ఎట్టి పరిస్థితుల్లో చెరువుల నీటిని వదలకూడదు. కానీ డెల్టా ప్రాంతంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది.

వ్యవసాయం గిట్టుబాటు కాక...

వరి సాగు చేసే రైతులకు వరుస కష్టాలు, నష్టాలు వస్తున్నాయి. సాగు ఖర్చు పెరిగిపోతుండటం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పండిన పంట చేతి కందివస్తుందన్న నమ్మకం లేకపోవటంతో రైతులు కూడా ప్రత్యామ్నాయాల వైపు దృష్టి సారిస్తున్నారు. కొల్లేరు అభయారణ్యంలో అక్రమంగా ఉండే చేపల చెరువులను 120 జీవో రాకతో గత ప్రభుత్వం వాటిని ధ్వంసం చేసింది. దీంతో జిరాయితీ భూముల్లో చేపల చెరువుల తవ్వకాలు గతం కంటే వేగంగా పెరిగాయి. దిగుబడులు లాభసాటిగా ఉండడంతో క్రమంగా రైతులు చేపల చెరువులకే మొగ్గు చూపుతున్నారు.

ఆక్వా సాగును తీరప్రాంతానికే పరిమితం చేయాలి



డెల్టా ప్రాంతాల్లో విస్తరిస్తున్న ఆక్వా పరిశ్రమ కారణంగా జలవనరులు పూర్తిగా కలుషితమవుతున్నాయి. ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. డెల్టాలో పంట కాలువలు, మురుగు డ్రైయిన్లు రెండు కూడా తాగు, సాగునీటి అవసరాలకే వినియోగిస్తున్నారు. విచక్షణ రహితంగా విస్తరిస్తున్న చేపలు, రొయ్యల చెరువుల కారణంగా నీటిలో లవణ సాంద్రత పెరిగిపోతుంది. తాగునీటిలో సున్నా శాతం ఉండాల్సిన పీపీటీ శాతం 4 నుంచి 5 వరకు ఉండటం ఆందోళన కలిగిస్తుంది. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న ఏడు, ఎనిమిది సంవత్సరాల్లోనే డెల్టా ఉప్పునీటి కయ్యగా మారిపోతుంది. పంట దిగుబడులు 30 శాతానికి పైగా తగ్గిపోతాయి. పరిస్థితిని చక్కదిద్దాలంటే అధికారికంగా ఆక్వా జోన్‌ను ప్రకటించాలి. తీరప్రాంత గ్రామాల్లోనే ఆక్వా సాగును అనుమతించాలి.

- పి.రామకృష్ణరాజు, జలవనరుల నిపుణుడు, సామాజిక కార్యకర్త, భీమవరం

ఆక్వా సాగు విస్తీర్ణం పెరగడంతో..

రెండున్నర దశాబ్దాల నుంచి ఆక్వా సాగు విస్తీర్ణం పెరిగింది. ఎకరానికి రూ.లక్షకు పైగానే సంవత్సరానికి ఆదాయం వస్తుంది. గతంలో వ్యవసాయం సాగుచేసే సమయంలో ఎకరానికి రెండు పంటలకు కలిపి రూ.15 వేల నుంచి రూ.20వేల వరకు ఆదాయం వచ్చేది. ప్రస్తుతం అది 5రెట్లకు పెరిగింది. ఫలితంగా వ్యవసాయానికి స్వస్తి చెప్పి ఆక్వా వైపు దృష్టి సారిస్తున్నారు. వరి సాగు చేసేందుకు కనీసం సెంటు భూమి కూడా లేని గ్రామాల సంఖ్య జిల్లాలో పదుల సంఖ్యలో ఉన్నాయి. కొల్లేరు మండలాలైన ఏలూరు ,పెదపాడు, దెందులూరు, భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు, ఆకివీడుమండలాలతో పాటు ఉండి, గణపవరం, కాళ్ల, భీమవరం నర్సాపురం ,మొగల్తూరు నరసాపురం తదితర మండలాల్లో ఆక్వా సాగు ఎక్కువగా సాగుతోంది. కొల్లేరులో చేప ఎదుగుదల బాగా ఉండడంతో దూర ప్రాంతాలనుంచి వచ్చి ఇక్కడ సాగు చేస్తున్నారు. భీమడోలు మండలంలోని చెట్టున్నపాడు, మల్లవరం, లక్ష్మిపురం, కోరుకొల్లు, నిడమర్రు మండలంలో తోకలపల్లి ,బైనేపల్లి, ఆముదాలపల్లి, పత్తేపురం ,దేవరగోపవరం, పెదనింద్రకొలను గ్రామాల్లో రెండు పంటలు పండే భూములన్నీ చేపల చెరువులుగా మారి పోయాయి. ఈ గ్రామాల్లో మంచినీటి చెరువులు పసర్లు కమ్మి ఉంటున్నాయి.


డెల్టా గ్రామాల్లో రొయ్యల చెరువు

సాగుకు భూమి దొరకటం లేదు

సొంత భూమి లేకున్నా భూస్వాముల వద్ద పంట భూమిని కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నాం. గ్రామాల్లో అధిక శాతం మంది ఇదే విధంగా కౌలుభూములనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. వరి పంట వల్ల గిట్టుబాటు ఉండటం లేదని భూస్వాములు చేపల చెరువులవైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా కౌలుదారులకు వ్యవసాయ భూమి దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయి.

- పేపకాయల రామృష్ణ, నింద్రకొలను.



సమావేశంలో మాట్లాడుతున్న కాస్మో పాలిటన్ క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు

సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ టోర్నీకి ఏర్పాట్లు పూర్తి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం కాస్మో పాలిటన్ క్లబ్ ఆవరణలో ఆగస్టు 27 నుంచి 30వ తేదీ వరకు సౌత్‌జోన్ ఇంటర్‌స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు తెలిపారు. క్లబ్ ప్రతినిధులు, బ్యాడ్మింటన్ అసోషియేషన్ ప్రతినిధులతో కలిసి ఆయన బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ టోర్నీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 27వ తేదీన పోటీలను నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు, జిల్లా ఎస్పీ రవిప్రకాష్ ప్రారంభిస్తారని చెప్పారు. 30న జరిగే ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, ఎంపీలు మాగంటి బాబు, తోట సీతారామలక్ష్మి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఆరు రాష్ట్రాల నుంచి 150 మంది క్రీడాకారులు, మరో 50 మంది సహాయకులు రానున్నారని చెప్పారు. సమావేశంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి తటవర్తి కృష్ణబాబు, క్లబ్ ప్రతినిధులు రాంపండు, అప్పలరాజు, పేరిచర్ల నర్సింహరాజు, టోర్నమెంట్ కార్యదర్శులు సాయిరామరాజు, సూరజ్, జిల్లా బ్యాడ్మింటన్ అసోషియేషన్ కార్యదర్శి వీవీ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల నేపథ్యంలో..

డీఈవో బదిలీకి అవకాశం!

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: పాఠశాల విద్యాశాఖకు సంబంధించి పలువురు అధికారులకు పదోన్నతులు లభించనున్న నేపథ్యంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ఎస్ గంగాభవాని బదిలీ అయ్యే అవకాశాలున్నాయి. పాఠశాల విద్యాశాఖలో వివిధ కేడలర్లలో పనిచేస్తున్న అధికారుల పదోన్నతులు సంబంధించి డీపీసీ ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు రెగ్యులర్ హోదాలో నూతన విద్యాశాఖాధికారులు త్వరలో నియమితులు కానున్నారు. రాష్ట్రంలో విజయనగరం, నెల్లూరు జిల్లాలకు మినహా మిగిలిన 11 జిల్లాల్లో డీఈవోలు ఇన్‌ఛార్జి హోదాలో పనిచేస్తున్నారు. తాజాగా డీపీసీ ఆమోదం పొందిన జాబితాలో ఉభయగోదావరి, ప్రకాశం జిల్లాల విద్యాశాఖాధికారులు పదోన్నతుల ప్యానల్‌లో ఉన్నట్లు తెలిసింది. ఎఫ్ఏసీ హోదాలో పనిచేస్తున్న డీఈవోలతోపాటు వివిధ డీఈవో కార్యాలయాల్లో పనిచేసే ఏడీలు, ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు, సీనియర్ అధ్యాపకులు, డైట్ కళాశాలల ప్రధానాచార్యులు డీపీసీ ఆమోదం పొందిన పదోన్నతుల జాబితాలో ఉన్నారని సమాచారం. డీపీసీ జాబితాలోని విద్యాశాఖాధికారులకు పదోన్నతులు కల్పించి తుది జాబితాను ఈ నెలాఖరులోగా విడుదలచేస్తారని తెలిసింది. ఈ నేపథ్యంలో ఉపవిద్యాశాఖాధికారి కేడర్‌లోవున్న ప్రస్తుత జిల్లా విద్యాశాఖాధికారి (ఎఫ్ఏసీ) గంగాభవానికి పదోన్నతి లభించిన అనంతరం వేరే జిల్లాకు బదిలీ అయ్యే అవకాశాలున్నాయి. లేదా ఈమెకు పదోన్నతి కల్పించి ప్రస్తుత స్థానంలోనే కొనసాగించవచ్చనే ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులయ్యేందుకు పలువురు పోటీ పడుతున్నట్లు వినికిడి. తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి (ఎఫ్ఏసీ) అబ్రహం, డైట్ కళాశాల ప్రధానాచార్యురాలు చంద్రకళ, ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారి భాస్కర్‌లలో ఎవరో ఒకరు పశ్చిమ డీఈవోగా నియమితులు కావచ్చని తెలుస్తోంది. రాష్ట్రంలో సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) పీవోలను డీఈవో కేడర్‌స్థాయి అధికారులతో భర్తీచేయాలనే తాజా ప్రతిపాదన ద్వారా వివిధ జిల్లాల ఎస్ఎస్ఏ పీవోలు కూడా మారే అవకాశాలున్నాయి.

మహనీయుల జీవితాలు ఆదర్శనీయం: కలెక్టర్


ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ భాస్కర్, ఎమ్మెల్సీ సూర్యారావు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహనీయుల జీవితాలు ఆదర్శనీయమని కలెక్టర్ భాస్కర్ అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. తొలుత ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ప్రకాశం పంతులు పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఆ పదవికి వన్నెతెచ్చారన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు, డీఆర్వో కె.హైమావతి తదితరులు పాల్గొన్నారు.

సమాచార శాఖ కార్యాలయంలో: ప్రకాశం పంతులు జయంతి వేడుకను స్థానిక సమాచార శాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి సమాచార శాఖ ఏడీ వి.భాస్కర నరసింహం పూలమాలవేసి నివాళి అర్పించారు. డివిజనల్ పౌరసంబంధాల అధికారి రామచంద్రరావు, ఏపీఆర్వో దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలవరం అథారిటీ కార్యదర్శి రాక

పోలవరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలవరం అథారిటీ కార్యదర్శి అమరజిత్‌సింగ్ నేతృత్వంలో 11 మంది సభ్యులతో కూడిన బృందం గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తున్నట్లు జల వనరుల శాఖ అధికారులు చెప్పారు. ఈ బృందం ముందుగా పనులు పరిశీలిస్తుంది. అనంతరం ప్రాజెక్టు క్యాంపు కార్యాలయంలో పనులు తీరుపై సమీక్షిస్తుందని వారు పేర్కొన్నారు. సవరించిన ప్రాజెక్టు అంచనాలపై కూడా సమీక్షించే అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు.

27న బాడీబిల్డింగ్ 'బెంచ్ ప్రెస్' పోటీలు

బ్యాంకుకాలనీ (భీమవరం సాంస్కృతికం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని గౌతమి వ్యాయామ కళాశాల ఆవరణలో ఈనెల 27న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల బాడీబిల్డింగ్ 'బెంచ్ ప్రెస్' పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ ఖాసీం బుధవారం తెలిపారు. ఈ పోటీలు ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారని, 8 విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలియజేశారు. పోటీలో పాల్గొనే ఆసక్తి గల వారు చరవాణి నంబర్లు 93477 77778, 90301 85660ల్లో సంప్రదించవచ్చని చెప్పారు.

హ్యుందాయ్ షోరూమ్‌లో 'వెర్నా' కారు విడుదల

ఉండి రోడ్డు (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: హ్యుందాయ్ కంపెనీ రానున్న ఐదోతరం కోసం అధునాతన సౌకర్యాలతో 'వెర్నా' కారును రూపొందించినట్లు సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ బి.వెంకటరెడ్డి పేర్కొన్నారు. భీమవరం పట్టణంలోని ఉండిరోడ్డులో ఉన్న హ్యుందాయ్ షోరూమ్‌లో భారతీయ స్టేట్ బ్యాంకు ఏజీఎం తులసీదాస్ వెర్నా కారును బుధవారం విడుదల చేశారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న తరం కోసం వెర్నా మోడల్ కారును విడుదల చేసినట్లు చెప్పారు. పెట్రోలు, డీజిల్ ఇంజిన్‌తో ఆకర్షణీయమైన మోడల్స్‌లతో పాటు వివిధ రకాల రంగులతో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ అయితం సుబ్రహ్మణ్యేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.



వెర్నా కారును విడుదల చేస్తున్న ఎస్‌బీఐ ఏజీఎం తులసీదాస్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'దొండకాయ పల్లీ ఇగురు'** మీచేతి వంట **'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు',** జస్ట్ ఎ మినిట్ **'క్యాప్సికం ఫ్రిట్టర్స్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెంలో పరవళ్ళు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: మార్నింగ్ షో: **హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: **ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: ఫస్ట్ షో: **రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, ఉ.8.00, రా.9:00: **బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడొ క్రీప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం, ఉ.10.00: **పిండివంటలు, ప్రసాదాలు** – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, ఉ.11.00, రా.10.45: **గోరు ముద్దలు** – పన్నీర్ మఖనీ రైస్, ఉ.11.15, రా.8:30: **డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం)** – ఫిష్ కర్రీ విత్అవుట్ ఆయిల్, ఉ.11.30, రా.8:00: **గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజుంకి చట్నీ, మ.12.00: **టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: **మమ్మీస్ కిచెన్** – బెల్లం రవ్వ హల్వా, మ.12.30, రా.8.45: **"కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, మ.12.45: **సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్కీ, మ.1.00, రా.7.00: **వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)** – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: **చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, మ.1.45, రా.7.30: **పెరటి రుచులు,** మ.2.15, రా.10.30: **డిజైనర్ డిష్** – పన్నీర్ టమాటో మసాలా, మ.2.30: **చోటా షెఫ్** – పొటాటో క్యాబేజి బాల్స్, మ.3.30: **భళా మిస్టర్ బ్రహ్మచారి** – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, మ.5.15: **స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **మధుమేహం... ఆధునిక చికిత్సలు, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **మధుమేహం... ఆధునిక చికిత్సలు,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

SVBC (TTD)

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

భక్తి TV

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

Zee తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

maa

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం , **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండె ఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: గోలీమార్.

వంగ సాగులో మెలకువలు

వంగ పంటను సంవత్సరంలో అన్ని సీజన్లలో సాగు చేయవచ్చు. మేలైన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలు సక్రమంగా పాటిస్తే అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చని నరసాపురం డివిజన్ ఉద్యాన శాఖాధికారిణి జి.విజయలక్ష్మి తెలిపారు.

వంగ సాగును వర్షాకాలంలో జులై, ఆగస్టు నెలల్లో, శీతాకాలంలో నవంబరు, డిసెంబరు నెలల్లో, వేసవిలో ఫిబ్రవరి, మార్చి మొదటి వారంలో నాటవచ్చు. నేలను నాలుగైదు సార్లు బాగా దున్ని చదును చేయాలి. వర్షాకాలం పంటకు బోదెలు, కాలువలు ఏర్పాటు చేయాలి. ఒక ఎకరానికి శీతాకాలం, వేసవికాలం పంటకు 40 చదరపు మీటర్ల నారుమడి అవసరం. సూటి రకాలకు 250 గ్రా., సంకర రకాలకు 150 గ్రా. విత్తనాలు అవసరం. ప్రాంతీయ మార్కెట్లో వినియోగదారుల అభిరుచిని బట్టి వంగలో రకాలను ఎంపిక చేసుకోవాలి. కోస్తా ఆంధ్ర ప్రాంతానికి ముఖ్యంగా భాగ్యమతి, పూసా పర్పుల్ లాంగ్, పూసా పర్పుల్ క్లస్టర్, పూసా క్రాంతి, గులాబీ రకాలు అనువైనవి. సంకరజాతి రకాల్లో.. ఉదారంగులో గుండ్రటి రకాలైన మహికో, రవయ్య, మహికో హైబ్రిడ్-6, మహికో హైబ్రిడ్ నెం.2, నెం.54, ఉత్కర్ష, మోహిని,



అగొరా, సంజు, మ్యూ-మ్యూ రకాలు మేలైనవి.

సమగ్ర సస్యరక్షణ: పురుగు ఆశించిన కాయలు, కొమ్మలను తుంచి నాశనం చేయాలి. అంతర పంటలుగా బంతి, ఉల్లి, వెల్లుల్లి వేసుకోవాలి. లింగాకర్షణ బుట్టలు ఎకరానికి నాలుగు చొప్పున పెట్టాలి. తల నత్త ఆశించిన కొమ్మలను పురుగు ఆశించిన ప్రాంతం నుంచి ఒక అంగుళం కిందికి తుంచి నాశం చేయాలి. సాగులో అల్లిక రెక్కల పురుగులను మొక్కకు 2 చొప్పున పంట పెరిగే దశలో విడుదల చేయాలి. బి.టి. మందులను లీటరు నీటికి ఒక గ్రాము చొప్పున కలిపి పూత దశలో పిచికారి చేయాలి. ఎకరాకు 200 కిలోల చొప్పున వేపపిండి దుక్కిలో వేయాలి. బాక్టీరియా ఎండు తెగులున్న ప్రాంతాల్లో ఎకరాకు 6 కిలోల చొప్పున బ్లీచింగ్ పొడి ఎకరాలో చల్లుకోవాలి. ట్రయికోడెర్మా విరిడి కల్చర్‌ను ఎకరాకు 2-3 కిలోల చొప్పున దుక్కిలో వాడాలి. అయితే కిలో ట్రయికోడెర్మా విరిడి కల్చర్‌ను 10 కిలోల వేపపిండి, 90 కిలోల పశువుల ఎరువుతో కలిపి 10-15 రోజులు నీడలో ఉంచి, అప్పుడప్పుడు నీరు చల్లుతుంటే ఈ శిలీంధ్రం వృద్ధి చెందుతుంది. దీని వాడకం ద్వారా భూమి నుంచి వ్యాప్తిచెందే ఎండు, కుళ్లు తెగుళ్లను నివారించవచ్చు. రసం పీల్చు పురుగులు ఆశించకుండా ఎకరానికి 10 కిలోల చొప్పున కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలి. 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా థియోడికార్బ్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేసి కాయతొలుచు పురుగులను నివారించుకోవాలి. పంట పూత, కాయ దశలో 2,4-డి (10 మిల్లీ గ్రాములు లీటరు నీటికి) లేదా నాఫ్తలిన్ ఎసిటిక్ ఆమ్లం (ఎన్ఎఎ) 1 మి.లీ. 5 లీటర్ల నీటికి కలిపి, 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేస్తే 15-20 శాతం అధికోత్పత్తి వచ్చే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, నరసాపురం (గ్రామీణ)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు

కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. రైతులు పంట ప్రారంభం నుండే జాగ్రత్తలు తీసుకోవాలని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.చిట్టిబాబు తెలిపారు.

మొక్క మొలకెత్తిన 10-40 రోజులు వరకు ఈ పురుగు ఆశిస్తుంది.

దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్ల మీద గుడ్లు పెడతాయి.

ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకు వస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి.

కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి.

లార్వాలు ఎదుగుతున్న కొద్ది లోపల అంకురం తినడం వల్ల మొవ్వ ఎండిపోతుంది. మొవ్వ చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు.

కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

నివారణ: పొలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి. పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.

పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

ప్రగతి పథం

జిల్లాకు 418 రెండు చక్రాల ట్రాక్టర్లు, 72 నాలుగు చక్రాల ట్రాక్టర్లు

రైతు రథం..!



ఉంగుటూరు న్యూస్‌టుడే: యాంత్రీకరణ వ్యవసాయం దిశగా ప్రభుత్వం రైతులను ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోంది. దీనిలో భాగంగా రాయితీలపై యంత్రాలను అందించడానికి సర్కారు చర్యలు తీసుకుంటోంది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి, అర్హులకు ట్రాక్టర్లు అందజేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం చేసే రైతులకు ఈ ఏడాది నుంచి 'రైతు రథం' పేరుతో రాయితీపై ప్రభుత్వం ట్రాక్టర్లు పంపిణీ చేయనుంది.. దీనికోసం ఆన్‌లైన్‌లో ఏపీఎస్ఏఐడీసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ ఏడాది జిల్లాలో 2.75 లక్షల హెక్టార్ల వరిపంటను సాగు చేస్తున్నారు. ఈ పథకంలో భాగంగా జిల్లాకు 418 నాలుగు చక్రాల ట్రాక్టర్లు, 72 రెండు చక్రాల ట్రాక్టర్లు మంజూరయ్యాయి. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇందులో ఎస్సీ రైతులకు 16 శాతం, ఎస్టీలకు 1 శాతం కేటాయించనున్నారు. ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న రైతులకు త్వరలోనే వీటిని అందిస్తారు. గడిచిన మూడేళ్లలో రూ.72.56 కోట్ల విలువైన యంత్ర పనిముట్లను 30, 806 మంది రైతులకు ఇచ్చినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

రాయితీలు ఇలా..

ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తును వ్యవసాయాధికారులు పరిశీలించి అర్హుడా, అనర్హుడానేది తేల్చుతారు.

రైతు ఏ కంపెనీ ట్రాక్టరయినా కొనుగోలు చేసుకోవచ్చు. అయితే ప్రభుత్వం మాత్రం పెద్ద ట్రాక్టరు అయితే రూ.2 లక్షలు, చిన్న ట్రాక్టరు అయితే రూ 1.50 లక్షలు రాయితీ ప్రకటించింది. రోబోవేటరుతో కూడిన పెద్ద ట్రాక్టరుకు రూ.2.50 లక్షలు, చిన్న ట్రాక్టరుకు రూ.2 లక్షలు ఇవ్వాలని నిర్ణయించింది.

నిబంధనలు పాటించాల్సిందే..

రాయితీపై ట్రాక్టరు తీసుకునే రైతులు వ్యవసాయ శాఖ సూచించే నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. ఐదేళ్ల పాటు అదే గ్రామంలో రైతులకు ఉపయోగపడాలి. సంబంధిత ట్రాక్టరు క్రయవిక్రయాలు నిర్వహించే హక్కు లబ్ధిదారుడికి లేదు. ఇలా నిబంధనలు ఒప్పుకుని హామీ పత్రం ఇచ్చిన వారికే ట్రాక్టర్లు మంజూరు చేస్తామని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

అర్హతలు ఇవే..

కనీసం రెండెకరాల భూమి ఉన్న రైతు ఈ పథకానికి అర్హుడు. లబ్ధిదారుడిపై గతంలో ఎటువంటి ట్రాక్టరు రిజిస్ట్రేషన్ ఉండకూడదు. వ్యవసాయ శాఖ నుంచి గత 2 ఏళ్లలో రూ.50 వేలు రాయితీ పొంది ఉండకూడదు. ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంకు ఖాతా నకళ్లతో మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి.

పంపిణీలో 'రాజకీయం'..?

ఈ పథకం లబ్ధి పొందాలంటే అధికారులు అనుమతితో పాటు రాజకీయ పలుకుబడి అవసరమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి తప్పనిసరిగా లబ్ధిదారుల ఎంపికకు సిఫార్సులు చేయాల్సి ఉంటుంది. దీంతో రైతుల మధ్య పోటీ తీవ్రంగా ఉంటుంది.

నియోజక వర్గాల వారీగా ట్రాక్టర్లు మంజూరు వివరాలు

నియోజక వర్గం	2 చక్రాల ట్రాక్టర్లు	4 చక్రాల ట్రాక్టర్లు
ఏలూరు	04	01
చింతలపూడి	33	05
దెందులూరు	27	05
ఉంగుటూరు	44	09
తాడేపల్లిగూడెం	36	07
తణుకు	30	05
నిడదవోలు	26	04
గోపాలపురం	34	05
కొవ్వూరు	24	04
ఆచంట	38	07
పాలకొల్లు	16	03
నరసాపురం	13	02
భీమవరం	20	04
ఉండి	36	06
పోలవరం	37	05

అర్హులందరికీ అందిస్తాం



ఈ ఏడాది ఉంగుటూరు మండలానికి 24 ట్రాక్టర్లు మంజూరయ్యాయి. అర్హతలను బట్టి వీటిని అందిస్తాం. దశలవారీగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ పంపిణీ చేస్తాం. లబ్ధిదారులు గ్రామ వసరాలకు ఐదేళ్లు ఈ ట్రాక్టర్‌ను ఉపయోగించాలి. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటాం.

- ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి, ఉంగుటూరు

బ్యాడ్మింటన్‌కు ఆదరణ పెరిగింది

ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్
ముగిసిన రాష్ట్రస్థాయి పోటీలు



పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

లజపతిరాయ్‌పేట, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: ప్రపంచంలో క్రికెట్ తరువాత షటిల్ బ్యాడ్మింటన్ క్రీడకు ఆదరణ విశేషంగా పెరిగిందని శాసన మండలి సభ్యుడు అంగర రామ్మోహన్ అన్నారు. పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డాక్టర్ దగ్గుపాటి వెంకటేశ్వరరావు ఇండోర్ స్టేడియంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడలకు అంతర్జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. ఈ రెండు క్రీడల్లో ప్రావీణ్యం కలిగిన క్రీడాకారులు ఉంటే ఆదేశం అగ్రరాజ్యాల సరసన నిలిచేందుకు దోహదపడుతుందన్నారు. క్రీడల్లో రాణిస్తున్న పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే మంచి ప్రయోజకులు అవుతారన్నారు. తక్కువ సమయంలో లక్షలు గడించాలనే ఆలోచనతో ఎక్కువమంది తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలవైపు మళ్లించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రావీణ్యం కలిగిన క్రీడాకారులను అనేక స్వచ్ఛందసేవాసంస్థలు ఆదుకొని అంతర్జాతీయస్థాయికి తీసుకువెళ్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ముఖ్యంగా కళాకారులకు పుట్టినిల్లయిన పాలకొల్లులో క్రీడాకారులను తయారు చేసేందుకు కాస్మోకల్చరల్ స్పోర్ట్సుకాంప్లెక్స్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇండోర్ స్టేడియం తయారు చేయడమే కాకుండా చెక్కతో కోర్టు నిర్మాణం చేపట్టి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఏఎంసీ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు మాట్లాడుతూ మొదటినుంచి కాస్మోక్లబ్ క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల విలువైన ఆస్తులను ఇవ్వడమే కాకుండా గౌరవప్రదమైన వృత్తిలో నియమించి సత్కరిస్తున్న సంఘటనలు పి.వి.సింధు విషయంలో బహిర్గతమైందన్నారు. ఇది స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులుగా ఎదిగేందుకు యువత కృషి చేయాలన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.సిహెచ్.పున్నయ్యచౌదరి మాట్లాడుతూ విజయం అనేది నిరంతరం కృషితోపాటు కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని సాధన చేస్తేనే లభిస్తుందన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వి.వి.సోమరాజు, కాస్మోక్లబ్ అధ్యక్షుడు సిహెచ్.బుద్ధావతారంరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కె.రఘురామరాజు, తదితరులు మాట్లాడారు. అనంతరం తుదిపోరులో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్షత్రియసంక్షేమసంఘం అధ్యక్షుడు కె.రామకృష్ణంరాజు, డాక్టర్ కె.ఎస్.పి.ఎన్.వర్మ, కాస్మోకల్చరల్ స్పోర్ట్సుక్లబ్ కోశాధికారి కె.సూర్యనారాయణరాజు, జి.ఎస్.ఎన్.మూర్తి, భూన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో ఎమ్మెల్సీ అంగర, ఏఎంసీ అధ్యక్షుడు గాంధీభగవాన్‌రాజు

విజేతలు వీరే

మహిళావిభాగం: సింగిల్స్‌లో విన్నర్‌గా ఎ.అక్షిత (తూర్పుగోదావరి), రన్నర్‌గా ఆర్.ఎస్ హషిని (విశాఖపట్టణం), నిలిచారు.

డబుల్స్ విభాగంలో విన్నర్స్‌గా కె.ప్రీతి, (విజయనగరం), ఎం.అర్చన (పశ్చిమగోదావరి), రన్నర్స్‌గా ఎ.అక్షిత (తూర్పుగోదావరి), సుధాకల్యాణి (తూర్పుగోదావరి) నిలిచారు.

పురుషుల విభాగం : సింగిల్స్‌లో విన్నర్‌గా కె.జగదీశ్ (విశాఖపట్టణం), రన్నర్‌గా కె.సాయిచరణ్ (గుంటూరు)

డబుల్స్ విభాగంలో విన్నర్స్‌గా కె.జగదీశ్ (విశాఖపట్టణం), ఎస్.కె.గౌస్ (నెల్లూరు), రన్నర్స్‌గా కె.కిరణ్‌కుమార్ (విశాఖపట్టణం), కె.వెంకటేశ్ (శ్రీకాకుళం) నిలిచారు.

లారీని వెనుక నుంచి ఢీకొన్న గరుడా బస్సు
16 మందికి గాయాలు

డి.మల్కాపురం(చౌటుప్పల్‌(గ్రామీణం),న్యూస్‌టుడే: హైదరాబాద్ - విజయవాడ జాతీయరహదారిపై బుధవారం తెల్లవారుజామున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. విజయవాడలోని ఆటోనగర్ బస్టాండు నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ గరుడా బస్సు (ఏపీ16జెడ్0477) మంగళవారం రాత్రి పది గంటలకు బయలుదేరింది. బుధవారం తెల్లవారుజామున 3:30 నిమిషాలకు దండుమల్కాపురానికి చేరుకుంది. ఈ సమయంలో కృష్ణా జిల్లా అంగలూరకు చెందిన బస్సు డ్రైవర్ వెమన అంకనబాబు ముందన్న లారీ దాటబోతు అదుపు తప్పి వెనుక నుంచి లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బస్సు ఎడమ వైపు ముందు భాగం మొత్తం నుజ్జయినది. ముందు వరసులో కూర్చున్న ప్రయాణీకులు హైదరాబాద్‌లోని మణికొండకు చెందిన పొట్లురి రమాదేవి(56), బండ్లగూడకు చెందిన టెతని ఫణికుమార్(38), గుంటూరు జిల్లా రేపల్లెకు చెందిన డీవీఎన్ రామకృష్ణప్రసాద్(38), తాడేపల్లికి చెందిన పొట్టి రేణుక(24), విశాఖపట్నం జిల్లా కైలాసపురానికి చెందిన అక్కిరేట అప్పలరాజు(47), శోభనాద్రిచార్యులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మరో పది మంది ప్రయాణీకులు స్వల్పంగా గాయపడగా 108 అంబులెన్సులో చౌటుప్పల్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సను నిర్వహించారు. స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నవీన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వారంలో ఇద్దరు మహిళల మృతి

లక్ష్మీపురం (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన తలారి లీల (41) జ్వరంతో మృతిచెందింది. గత మూడు రోజులుగా జ్వరంతో ఉన్న ఆమెను జంగారెడ్డిగూడెం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మంగళవారం ఉదయం పరిస్థితి విషమించడంతో ఏలూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి విజయవాడ తీసుకెళ్తుండగా రాత్రి మరణించినట్లు భర్త విశ్వేశ్వరరావు బుధవారం తెలిపారు. కాగా మృతిరాలి వీధిలోనే వారం రోజుల క్రితం కె.కుమారి అనే మహిళ జ్వరంతో మరణించింది. వైద్య ఆరోగ్య శాఖాధికారులు స్పందించి జ్వరాలను నియంత్రించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణాకు కళ్లెం

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు రాష్ట్ర సరిహద్దులో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పోలవరం డీఎస్పీ రవికుమార్ తెలిపారు. బుధవారం ఆయన రాష్ట్ర సరిహద్దులో ఏర్పాట్లును పరిశీలించారు. కుక్కునూరు మండలంలోని రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన వేలేరు, సీతారామనగరం ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతుండటంతో పోలీసులు నిరంతర నిఘా పెడుతున్నట్లు చెప్పారు. చెక్‌పోస్టు పెట్టిన తర్వాత ఇసుక అక్రమ రవాణా నిలిచిపోయిందన్నారు. మూడు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయడంతో అక్రమార్కులు అక్రమ రవాణాకు స్వస్తి పలికారన్నారు. ఆయన వెంట కుక్కునూరు సీఐ చిరంజీవి, కుక్కునూరు, వేలేరుపాడు ఎస్సైలు శ్రీనివాస్, వెంకటరాజులు ఉన్నారు.

Junior Inter
STUDY PLAN
CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) I.E.$_1$ & I.E$_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6
2) Hydrogen bond, types
3) Dipole moment def., applications
4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v$ = R 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.
4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.



Writer:
A.N.S. Sankara Rao
Subject Expert

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం.మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి ముందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్ల ధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.



రచయిత

- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్తింపజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నేరవేరినట్లే.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యనాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14% 2) 15% 3) 16% 4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా 4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
3) 279 ఎ (1) 4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా 2) అసోం
3) గుజరాత్ 4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు

జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3



రైళ్లలో పెరుగుతున్న చోరీలు..

రెప్పవాలిస్తే చాలు..

సాటి ప్రయాణికుల్లానే ఉంటూ దొంగతనాలు

వస్తువులు మాయం

భీమవరం:

మీ పక్కనే సాటి ప్రయాణికుల్లా కూర్చొంటారు. మీతో మాటలు కలిపేస్తారు. మీరు ఎప్పుడు ఆదమరుస్తారో అని గమనిస్తూనే ఉంటారు. నిద్ర మైకం వస్తుందని కనురెప్ప వాలిస్తే చాలు మీ వద్ద ఉన్న విలువైన వస్తువు మాయమైపోతుంది. నిద్ర మత్తు నుంచి మేల్కొన్నాకో.. దిగే స్టేషను వచ్చిందని సామాన్లు చూసుకుంటేనో తెలియదు మన సామాన్లు కోల్పోయామని. నిత్యం రైళ్లలో చోరీలు జరగడం.. ప్రయాణికులు దోపిడీకు గురై లబోదిబోమనడం పరిపాటిగా మారిపోయింది. పోలీసుస్టేషనులలో ఫిర్యాదు చేసినా.. వాటిలో రికవరీ అయ్యే సంఘటనలూ చాలా స్వల్పంగానే ఉంటున్నాయి

మే నాలుగో తేదీ ఓ వివాహిత తన భర్త ఇద్దరు పిల్లలతో భీమవరం ఓ వేడుక నిమిత్తం వచ్చారు. తిరుగు ప్రయాణంలో నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి నిజామాబాదు వెళ్లడానికి భీమవరం టౌన్ స్టేషనులో వేచి ఉన్నారు. తమ వద్ద లగేజీ బ్యాగులను పక్కనే ఉంచి కుటుంబ సభ్యులంతా రైలు కోసం సిమెంటు బల్లపై కూర్చొన్నారు. 150 గ్రాముల బంగారాన్ని ఓ బ్యాగులో ఉంచారు. పక్కనే సాటి ప్రయాణికుల్లా కూర్చొన్న దుండగులు ఆ బ్యాగు పట్టుకుని పోయారు. రైలు వచ్చిన తరవాత బ్యాగు చూసుకున్నారు. అప్పటికి కాని తెలియలేదు... బంగారంతో ఉన్న బ్యాగు దొంగలు పట్టుకుపోయారని.. అప్పుడు లబోదిబోమన్నారు. చేసేది లేక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు.

ఫిబ్రవరి ఆరున ఓమహిళ భీమవరం టౌన్ స్టేషనులో నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. 164 గ్రాముల బంగారం తనవద్ద ఉన్న హేండ్‌బ్యాగులో పెట్టారు. రైలు ఎక్కిన తరవాత చూసుకుంటే ఆ బ్యాగులో బంగారం కనిపించలేదు. కనిపించక పోయేటప్పటికి గుండెలు బాదుకుంటూ రోదించారు. రైలు ఆపి దిగేశారు. వాకబు చేశారు. లాభం లేకపోయింది. తనతో పట్టుకున్న బ్యాగు బ్యాగులానే ఉంది. బంగారం మాత్రమే మిస్సయింది. పోలీసులకే ఈ విషయం అంతుపట్టలేదు. ఎలా మాయమైపోయిందో తెలియలేదు.

గతంలో హైదరాబాదు నుంచి ఓ మహిళ తన బంధువుల ఇంటికి ఓ వేడుక నిమిత్తం వచ్చారు. ఏసీబోగీలో రిజర్వేషను చేయించుకున్నారు. రైలు ఎక్కి హాయిగా నిద్రపోయారు. ఆమె వేడుక నిమిత్తం రూ. 15 లక్షల విలువైన 414 గ్రాముల బంగారం ఓ బ్యాగులో పెట్టి నిద్రపోయారు. భీమవరం వచ్చిన తరవాత చూసుకుంటే బ్యాగుంది కానీ అందులో బంగారం లేదు. అదే బ్యాగులో రూ. 15 లక్షల డబ్బులు ఉన్నాయి. ఎక్కువ బంగారం దొరకడంతో దొంగ మిగతా వాటి గురించి చూసుకోలేదు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలు ఇప్పటికీ లభించలేదు.

.... ఇవే కాదు. నిత్యం రైళ్లలో ఏదో మూల ఏదో దొంగతనం జరుగుతూనే ఉంటుంది. రైళ్లంటేనే చోరీలకు నిలయాలుగా మారిపోయాయి. దోపిడీ దొంగల నుంచి జేబు దొంగల వరకు రైళ్లనే చోరీలకు ఎంచుకుంటున్నారు. ప్రయాణ బడలికతో ఉంటారు కాబట్టి ఏదైనా సమయంలో ఆదమరిచి నిద్రపోతారు. రాత్రి వేళల్లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుంటాయి. ప్రయాణ బడలికతో నిద్రపోతారు కాబట్టి ఇదే అదనుగా చేసుకుని తమ పని కానిచ్చేస్తున్నారు.

రైళ్లలో చోరీలకు పాల్పడే వారంతా సీనియర్లయి ఉంటున్నారు. ఇటీవల ఓ బంగారం దొంగతనం కేసులో పట్టుబడిన దొంగ చెప్పిన మాటలు వింటే విస్తుపోవాల్సిందే. 20 ఏళ్ల నుంచి ఇదే పనిచేస్తున్నానంటూ గర్వంగా చెబుతున్నాడు. వీరికి తోడు ఈ మధ్య కాలంలో బిహార్, హర్యానా, తమిళనాడుకు చెందిన దొంగలు ఎక్కువైపోయారు. సాధారణ బోగీల్లో పర్సులు కొట్టే చిల్లర దొంగలే కాకుండా రిజర్వేషను బోగీలు, ఏసీ బోగీల్లోనూ ఈ దొంగలు రిజర్వేషను చేయించుకుంటున్నారు. సాటి ప్రయాణికుల్లానే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఎక్కడ అవకాశం దొరుకుతుందో చూసుకుంటున్నారు. తరవాత బ్యాగులు పట్టుకుని సాధారణ ప్రయాణికుడిలా తరవాత స్టేషనులో దిగిపోతాడు. నిద్రనుంచి మెలకువ వచ్చిన తరవాతో.. స్టేషను వచ్చిందనో చూసుకుని దిగే సమయంలో చూసుకుంటే తమ బ్యాగులు కనిపించకుండా పోతున్నాయి. విలువైన వస్తువులు ఉంటే పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేస్తున్నారు. చిన్నా చితకా వస్తువులైతే బాధితులు ఫిర్యాదు చేయడం లేదు.

భీమవరంలో రైల్వే సర్కిల్ కార్యాలయం ఉంది. దీనిపరిధిలో రెండు పోలీసు స్టేషనులు ఉన్నాయి. ఒకటి భీమవరం, రెండోది తాడేపల్లిగూడెంలోనూ ఉంది. మూడు అవుట్‌పోస్టులు ఉన్నాయి. నిడదవోలు, తణుకు, నరసాపురంలో ఇవి ఉన్నాయి. భీమవరం నుంచి నరసాపురం, నిడదవోలు, ఇటు కైకలూరు వరకు, మెయిన్ లైను కొవ్వూరు వంతెన నుంచి భీమడోలు రైల్వేస్టేషను వరకు భీమవరం సర్కిల్ పరిధిలోకి వస్తుంది. 180 కిలోమీటర్ల రైలు పట్టాలు దీని పరిధిలో ఉన్నాయి.

నిఘా ఉంటున్నా..

రైళ్లలో చోరీలు జరగకుండా ఉండడకోసం నిత్యం రైల్వేపోలీసులు గస్తీ కాస్తారు. పట్టణాలు, గ్రామాలైతే కొత్త వ్యక్తులు కనిపిస్తే అనుమానం వచ్చి ప్రశ్నించే అవకాశం ఉంటుంది. రైలు ప్రయాణాల్లో నిత్యం కొత్త వాళ్లే ఉంటారు. ఎవరు దొంగలో.. ఎవరు సాధారణ ప్రయాణికులో గుర్తించడం కూడా కష్టంగా ఉంటుందని రైల్వే పోలీసులు చెబుతున్నారు. శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలుకు సామర్లకోట నుంచి విజయవాడ వరకు ఒకరు, విశాఖ ఎక్స్‌ప్రెస్‌కు రాజమండ్రి నుంచి విజయవాడ వరకు మరొకరు, నరసాపురం ఎక్స్‌ప్రెస్‌కు భీమవరం నుంచి విజయవాడ వరకు ఇంకొకరు కానిస్టేబుళ్లు బీటు కాస్తారు. సాధారణ ప్రయాణికుల్లానే ఉంటూ చోరీలకు పాల్పడుతున్నారని, ఇలాంటి వాళ్లను కనిపెట్టడం కష్టంగా ఉందంటూ పోలీసులు చెబుతున్నారు.

భీమవరం సర్కిల్ పరిధిలో మూడేళ్లలో రైళ్లలో జరిగిన చోరీలు		
సంవత్సరం	కేసులు	చోరీకి గురైన ఆస్తి విలువ
2015	50	రూ. 70 లక్షలు
2016	67	రూ. 44 లక్షలు
2017	28	రూ. 21 లక్షలు
(జులై నెలాఖరు వరకు)		

ఇవి కేసులు నమోదైనవి మాత్రమే. ఫోన్లు, ల్యాపుటాపులు, చిన్నచిన్న వస్తువులతో బ్యాగులు, పర్సులు లాంటివి చోరీకు గురైన సంఘటనలు వీటికి రెట్టింపు స్థాయిలో ఉంటాయి. ఫిర్యాదు చేసినా తిరిగి వస్తాయా.. అని భావించే వారు చాలామంది ఉంటున్నారు. రెండు వారాల క్రితం ఓ ప్యాసింజరు తన ఫోనుకు ఛార్జింగు పెట్టి .. బయటపెడితే దొంగలు పట్టుకుపోతారని అనుకుని తన బ్యాగులోనే పెట్టాడు. ఇది కూడా దొంగ జాగ్రత్తగా గమనించి నిద్రలో జారుకున్న తరవాత ఫోను తీసేసి దిగిపోయాడు. ఆ ప్రయాణికుడు నిద్ర మేల్కొన్న తరవాత చూస్తే ఫోను లేదు. రూ. 10 వేల విలువైన ఫోను అని... ఇటీవలే కొనుక్కున్నానని ఆ యువకుడు రోదించడం మొదలెట్టాడు. ఇలాంటి అభాగ్యులెందరో రైళ్లలో జరిగే చోరీలకు బలైపోతున్నారు.

ఒక చోట బయలుదేరి మరో రాష్ట్రంవరకు

రైళ్లు ఎక్కడో వేరే రాష్ట్రం నుంచి ప్రారంభమవుతాయి. ఇంకో రాష్ట్రం వరకు వెళ్లి అక్కడ ఆగుతాయి. దొంగలు కూడా అదే విధానంలో ప్రయాణిస్తూ ఉంటారు. ఎక్కడో ఎక్కుతారు ఎక్కడో దిగుతారు. బిహార్‌రాష్ట్రం నుంచి వచ్చే దొంగలు సీజను వారిగా వస్తారు. చోరీకు గురైన ఆస్తులను వాళ్ల రాష్ట్రానికి పట్టుకెళ్లిపోయి అమ్మేస్తుంటారు. దాంతో రికవరీ తక్కువగా అవుతూ ఉంటాయని రైల్వే పోలీసులు చెబుతున్నారు.

ప్రయాణికులే అప్రమత్తంగా ఉండాలి

రైళ్లు ఎక్కడ్నుంచి ప్రారంభమవుతాయో దొంగలు కూడా వివిధ రాష్ట్రాలనుంచి వస్తూ ఉంటారు. నిత్యం రైళ్లలో బీట్ తిరుగుతున్నా దొంగలను గుర్తించడం కష్టంగానే ఉంటుంది. అందుకే ప్రయాణికులే అప్రమత్తంగా ఉండాలి. బంగారం లాంటి విలువైన వస్తువులు రవాణా చేయకుండా ఉంటే మంచిది. ఒకవేళ చేయాల్సి వస్తే చాలా అప్రమత్తంగా ఉండాలి. **రమేష్‌బాబు, సీఐ, భీమవరం రైల్వేసర్కిల్**

వ్యవసాయాధికారులపై చర్యలు: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఖరీఫ్ పంటకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ ఆ దిశగా రైతులను సంసిద్ధం చేయడంలో విఫలమైన వ్యవసాయాధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భాస్కర్ అన్నారు. ప్రాధాన్యతరంగాల అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ పంటకు సంబంధించి ముందస్తు ప్రణాళికను సిద్ధంచేసి జూన్ 1వ తేదీ నాటికే నీటిని విడుదల చేశామన్నారు. దీనికి అనుగుణంగా జులై 15 నాటికి వరినాట్లువేసేవిధంగా రైతులను సమాయత్తంచేయాలని వ్యవసాయాధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆగస్టు 15 వరకు వరినాట్లు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమైనందునే ఇలాంటి స్థితి నెలకొందన్నారు. రైతులను చైతన్య పరచడంలో విఫలమైన వ్యవసాయాధికారుల వివరాలతో నివేదికలను తనకు అందజేయాలని వ్యవసాయ శాఖ జేడీ గౌసియాబేగంను ఆదేశించారు.

జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకువచ్చేవారికి తగిన సహాయ సహకారాలను అందించాలని అధికారులను ఆదేశించారు. తాడేపల్లిగూడెం మండలం కొండ్రుపోలు గ్రామంలో 20 ఎకరాల స్థలం ఆటోనగర్‌కు మంజూరైందని తెలిపారు. వెంటనే సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకుని పనులను ప్రారంభించాలని ఏపీ హెచ్‌సీ జోనల్ మేనేజర్‌ను ఆదేశించారు. తాళ్లపూడి మండలం తుపాకులగూడెంలో బల్క్‌డ్రగ్ తయారీ సంస్థ ఏర్పాటుకు సంబంధించి అనుమతులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు.

ఎన్‌టీఆర్ జలసిరి పథకం అమలు తీరుపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జలసిరి-2 కింద జిల్లాలోని మెట్టప్రాంతంలో కేటాయించిన బోర్ల నిర్మాణ పనులను వేగిరం చేయాలని ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భాస్కర్

పంచాయతీరాజ్ శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షలో భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన సీసీ రహదారులు, భూగర్భ డ్రైనేజీలు, అంగన్‌వాడీ కేంద్ర భవనాలు, పంచాయతీ కార్యాలయాల భవన నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సీసీ రహదారుల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులను సంబంధిత గుత్తేదారులకు ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు.

రాష్ట్రంలో వివిధ జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేస్‌కుమార్ వీడియో సమావేశాన్ని విజయవాడ నుంచి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితుల గురించి భాస్కర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఎన్‌టీఆర్ గృహనిర్మాణ పథకానికి సంబంధించి జిల్లాలో లబ్ధిదారుల వివరాలను ఆధార్, రేషన్ కార్డులతో అనుసంధానంచేసి జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో ఇసుక విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు.

దొడ్డిదారిన ఉపాధ్యాయ బదిలీలు!

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో సర్కారు బడుల్లో కొంత మంది ఉపాధ్యాయులను దొడ్డిదారిన బదిలీ చేసేందుకు కొందరు పావులు కదుపుతున్నారు. పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు ఇటీవల కౌన్సెలింగ్ నిర్వహించి సుమారు 3800 మంది ఉపాధ్యాయులకు బదిలీలు కల్పించారు. బదిలీ అయినవారిలో ఆయా పాఠశాలల వారీగా యాభై శాతానికి మించకుండా ఉపాధ్యాయుల సీనియార్టీ ప్రకారం వారు కోరుకున్న స్థానాలకు బదిలీ చేయాలనే నిబంధన అమల్లోవుంది. పాఠశాల విద్యాశాఖ నుంచి తదుపరి ఆదేశాలు వెలువడే వరకు యాభై శాతానికి మించి ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు బదిలీచేసే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో కొందరు దొడ్డిదారిన బదిలీలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళ్లచెరువులో పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడిని పెదపాడుకు, కొత్తపల్లిలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడిని పెదపాడు ఉన్నత పాఠశాలకు డిప్యుటేషన్‌పై బదిలీ చేసేందుకు ప్రయత్నించగా వీటిపై ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు డీఈవోకు ఫిర్యాదు చేశారని తెలిసింది. దీంతో డిప్యుటేషన్ల ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం. కొయ్యలగూడెం డివిజన్‌లో కూడా ఒక ఉపాధ్యాయుడిని నిబంధనలకు విరుద్ధంగా డిప్యుటేషన్‌పై వేరే పాఠశాలకు బదిలీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీఈవో దృష్టికి తేగా దానిని కూడా నిలిపివేసినట్లు సమాచారం. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖాధికారి ఆర్‌ఎస్ గంగాభవాని 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతానికి ఒక్క ఉపాధ్యాయుడిని కూడా డిప్యుటేషన్‌పై బదిలీ చేయలేదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అవసరం ఉన్న పాఠశాలల వివరాలతో నివేదికలను పంపాలని ఉపవిద్యాశాఖాధికారులను ఆదేశించామని తెలిపారు.